# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం జనశ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 202, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -17 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు: పవన్ కల్యాణ్



- మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు
- ఎన్డీయే అభ్యర్థుల తరఫున పవన్ కల్యాణ్ ప్రచారం
- నేడు డెగ్లూరు సభకు హాజరు

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ నేడు మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరఫున మిగతా..2లో


# బీజేపీకి తాడో పేడో...

# బాబు పవన్ చేదోడు వాదోడు

శివసేన తో కలసి గెలిచినా రెండు పార్టీల మధ్య ఎన్నికల అనంతరం పొత్తు కుదరలేదు

భిన్న ధృవాల్లాంటి కాంగ్రెస్ ఎన్సీపీలతో కలసిన శివసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది

మహారాష్ట్ర ఎన్నికల్లో తెలుగు బంధం ఎలా ఉంటుందో బాబు పవన్ ల రాజకీయ జోడీ




ఏపీ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లారు అంటేనే బీజేపీకి వారు చేయాల్సిన రాజకీయ సాయం ఏమిటో అది ఎంత అనివార్యమో అర్థమవుతోంది. ప్రత్యేకించి తెలుగు వారు ఉన్న చోటనే ఈ ఇద్దరు నాయకులు ప్రచారం చేయడం ద్వారా బీజేపీ వైపుగా ఆ ఓట్లను మళ్ళించాలని చూస్తున్నారు.

అమరావతి: మహారాష్ట్ర ఎన్నికలు బీజేపీకి తాడో పేడో అన్నట్లుగానే ఉన్నాయి. 2019లో ఈ ఎన్నికల్లో శివసేన తో కలసి గెలిచినా రెండు పార్టీల మధ్య ఎన్నికల అనంతరం పొత్తు కుదరలేదు. ఎక్కువ సీట్లు వచ్చిన మిగతా..2లో

## హైదరాబాద్‌లో మరో అన్నగా నేను ఉంటా.. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి




2లో

న్యూఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ చంద్రాపూర్ నియోజకవర్గం గుగూస్ ప్రాంతంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని ధీమా వ్యక్తం చేశారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ షిండే .. అజిత్ పవార్ కాలరాశారని మండిపడ్డారు.

## రేవంత్ కేబినెట్ విస్తరణ పై ఢిల్లీ బిగ్ అప్డేట్..!!



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మరి కొద్ది రోజుల్లో సంవత్సరం పూర్తవుతుంది

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రేవంత్ ఇప్పటి వరకు 24 సార్లు ఢిల్లీకి వెళ్లారు

ప్రస్తుతం రేవంత్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్నారు

# మూసీ మురికి కి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే కారణం


- బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రా? రేవంత్ రెడ్డికి సహాయ మంత్రా?: కేటీఆర్
- కేసీఆర్ ను ఫినిష్ చేస్తామన్న వాళ్లు ఎక్కడ ఉన్నారో తెలుస్తుంది
- మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు పంపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నస్తున్నాడని మూసీ బాధిత ప్రాంతాల్లో పర్యటించాం
- మేము అమృత్ టెండర్ల గురించి ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు సమాధానం లేదన్నారు
- నేను జైలుకు పోతే వందలాది మంది కేసీఆర్, కేటీఆర్ లు పుట్టుకొస్తారని ఇప్పుడే పోరాటం మొదలైంది



2లో


హైదరాబాద్ : 'మూసీ మే లూటో... ఢిల్లీ మే బాటో' అనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కేసీఆర్ ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. గతంలోనూ ఎంతో మంది మిగతా..2లో

## షెడ్యూల్ విడుదల కాకముందే వారికి న్యాయం చేయండి.. వైఎస్ షర్మిల ట్వీట్



- రాష్ట్రంలోని గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు ని విజ్ఞప్తి
- 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉందని స్పష్టం
- గ్రూప్-ల పోస్టులలో కూడా పాటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## హెూంవర్క్ కోసం ప్రశ్నిస్తే చచ్చిపొమ్మని చెప్పిన గూగుల్ ఏఐ.. విద్యార్థి షాక్!





2

గూగుల్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థి

అప్పుడప్పుడు నాన్సెన్సికల్ జవాబిస్తుందని చెప్పిన గూగుల్

పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ

## ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య భారీ ఎన్‌కౌంటర్.. పెద్ద సంఖ్యలో నక్సల్స్ మృతి..!



2

హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు, నక్సలైట్‌లకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. కంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని మాద్ ప్రాంతంలో పోలీ సులకు, నక్సలైట్లకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్ కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీ సులు ధృవీకరించారు.

## ఉగ్రవాదులు భారత్ ను భయపెట్టలేరు : ప్రధాని మోడీ



2

న్యూఢిల్లీ : ఉగ్రవాదులు భారత్ ను భయపెట్టలేరని ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ కి పరోక్షంగా సవాల్ విసిరారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్ లో ప్రధాని ఉగ్రవాదం, అభి వృద్ధి ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 మిగతా..2లో

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాం: చంద్రబాబు



వివరాలు 2లో..

- మూడు పార్టీలను పవన్ కల్యాణ్ కలిపారన్న చంద్రబాబు
- ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని ముందే ఊహించామని వ్యాఖ్య
- కూటమి సుదీర్ఘకాలం కొనసాగుతుందన్న చంద్రబాబు

అమరావతి: ప్రధాని మోదీ తమ నాయకుడని, ఆయన నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత నెలలో హర్యానా సీఎం ప్రమాణస్వీకారం జరిగిన తర్వాత మిగతా..2లో

## ఇంట్లో అవి ఉంటే ప్రభుత్వ పథకాలు బంద్.. పూర్తి క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం!




- రాష్ట్రవ్యాప్తంగా కాస్త వ్యతిరేకత కూడా వస్తున్న సంగతి తెలిసిందే
- తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ఒక చారిత్రాత్మకమైన సర్వే
- ఎన్యూమరేటర్ల పట్ల దుర్భాషలాడిన లేదా వారిపై దాడి జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం

# ఇది శివాజీ పుట్టిన నేల మా సహనం పరీక్షించకండి

## - మహారాష్ట్ర వేదికగా పవన్ కల్యాణ్ హెచ్చరిక

2లో

న్యూఢిల్లీ : దేశాన్ని విచ్ఛిన్నం చేద్దామని హైదరాబాద్ నుంచి కొంత మంది వచ్చి మాకు 15 నిమిషాలు ఇవ్వండి అని కథలు చెప్పారని.. పాత బస్తీలో కూర్చుని పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు మేమేంటో చూపిస్తాం అంటారని.. ఇది చత్రపతి శివాజీ పుట్టిన నేల, మా సహనం పరీక్షించకండని పవన్ హెచ్చరికలు జారీ చేశారు.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా డేగ్లూర్ సభలో జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు.ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

### బాలా సాహెబ్ స్ఫూర్తితో ప్రాంతీయత విస్మరించని జాతీయవాదం



ఇక్కడికి కేవలం ఓట్లు అడగడానికి రాలేదు. ఎందరో మహనీయులు పుట్టిన నేల, ఎందరో సాధువులు నడిచిన నేల, మహానుభావులు ఉన్న నేల మీద గౌరవం తెలపడానికి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.బాబా సాహెబ్ అంబేద్కర్ కర్మ భూమిగా నిలచిన గొప్ప భూమిపై మిగతా..2లో

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ఆదివారం - 17 - నవంబర్ - 2024

## నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని డెగ్లూరులో జరిగిన ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ మరాఠీలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రసంగం ప్రారంభించారు. తాను మరాఠీలో ప్రసంగిస్తానని, ఏవైనా తప్పులు ఉంటే క్షమించాలని కోరారు. ఇది ఛత్రపతి శివాజీ పరిపాలించిన భూమి, ఇది ఆయన నడిచిన నేల, ఇంతటి వీరత్వం కలిగిన గడ్డ మహారాష్ట్ర... మరాఠా ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు అంటూ కొనసాగించారు. తాను ఇక్కడికి ఓట్లు అడిగేందుకు రాలేదని, మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి వచ్చానని పవన్ తెలిపారు. మరాఠా యోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి, శివాజీ మహరాజ్ పరిపాలనను, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడానికి వచ్చానని వివరించారు. స్వరాజ్యం అర్థం తెలిపిన నేల, అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించేందుకు వచ్చానని పేర్కొన్నారు. "గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను. బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను. శివసేన వ్యవస్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నుంచి ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని నేర్చుకున్నాను. అయితే, ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనను కలవలేకపోయాను. ఏ విషయంపై అయినా అధికారంతో సంబంధం లేకుండా పోరాటం చేయడం ఆయన నుంచి నేర్చుకున్నాను. ఇక, ఎన్డీయే ప్రభుత్వం విషయానికొస్తే... ఎన్డీయే హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, పోలీస్ స్టేషన్, హేమద్వంతి ఆలయ అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల సహకారం కావాలి. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం. మనం సనాతన ధర్మం కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. సినిమాల్లో గొడవలు పెట్టుకోవడం, పోరాటాలు చేయడం ఎంతో ఈజీ. కానీ రియల్ లైఫ్ లో ధర్మ పోరాటాలు చేయడం ఎంతో కష్టం. మనం సనాతన ధర్మం కోసం పోరాడాలి, నిలబడాలి. మనం మతాలుగా విడిపోయినా సెక్యులర్ దేశంగా అవతరించాం. సనాతన ధర్మం కోసం పనిచేద్దాం. మనం ధైర్యంగా ఉంటే ఎవరు తల్వార్ పట్టుకుని వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు" అని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ప్రసంగిస్తూ... ఇవాళ డెగ్లూరుకు వచ్చింది పవన్ కల్యాణ్ కాదు... ఆంధీ కల్యాణ్ (తుపాను కల్యాణ్) అని అభివర్ణించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచాక... పవన్ ఢిల్లీ వెళ్లారు. ఆ సమయంలోనే ప్రధాని మోదీ మొదటిసారిగా పవన్ ను ఆంధీ (తుపాను) అని అభివర్ణించారు. ఇప్పుడు అశోక్ చవాన్ కూడా అదే ప్రస్తావించారు. ఇక, డెగ్లూరు సభలో ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ప్రసంగిస్తూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో కూడా చెప్పారని, పవన్ ఆలోచన ఏపీలో 175 సీట్లలో 164 సీట్లు గెలిచేలా చేసిందని కొనియాడారు.

## హైదరాబాద్‌లో మరో అన్నగా నేను ఉంటా.. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

షిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తీవ్ర విమర్శలు చేశారు. చంద్రాపూర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్‌ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్‌ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు.. హైదరాబాద్‌లో మరో అన్నగా నేను ఉంటా.. అంటూ వెల్లడించారు.

మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి వాహనం తనిఖీ

చంద్రపూర్ నియోజకవర్గం గుగూస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్తున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని మహారాష్ట్ర ఎన్నికల అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో రెండు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించబోతున్నట్లు సమాచారం. మహారాష్ట్రంలోని నయగావ్, భోకర్, షోలాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతుంది. దీంతో అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నాయి.

## రేవంత్ కేబినెట్ విస్తరణ పై ఢిల్లీ బిగ్ అప్డేట్..!!

హైదరాబాద్ : తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు. ముఖ్యమంత్రిగా రేవంత్ పగ్గాలు చేపట్టి మరి కొద్ది రోజుల్లో ఏడాది పూర్తవుతుంది. బాధ్యతల స్వీకరణ సమ యం నుంచి ఖాళీగా ఉన్నమంత్రి పదవుల భర్తీ పైన పలు మార్లు చర్చలు జరిగాయి. అనేక మంది పేర్లు రేసులోకి వచ్చాయి. కానీ, ఇప్పటికీ ఇంకా స్పష్టత లేదు. అయితే, ఏడాది పాలన ఉత్సవాలకు సిద్దం అవుతున్న క్రమంలో మంత్రివర్గ విస్తరణ పైన ఏఐసీసీ.. సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఏడాది పూర్తవుతున్న వేళ :- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మరి కొద్ది రోజుల్లో సంవత్సరం పూర్తవుతుంది. తమ ప్రభుత్వ విజయోత్సవాలు నిర్వహించు కునేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమయ్యాయి. ఇదే సమయంలో మంత్రివర్గంలో స్థానం కోసం ఆశలు పెట్టుకున్న నేతలు ఏడాది కాలంగా నిరీక్షిస్తూనే ఉన్నారు. రేవంత్ మంత్రివర్గంలో ఆరు స్థానాలు భర్తీకి అవకాశం ఉంది. ప్రభుత్వం ఏర్పడిన మూడో నెల నుంచి విస్తరణ గురించి చర్చలు జరుగుతున్నాయి. పలువురికి బెర్తులు ఖాయమని పార్టీ నేతలు అంచనాలు వేసారు. కానీ, ఇప్పటి వరకు విస్తరణ జరగలేదు.

11 నెలలుగా నిరీక్షణ :- ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రేవంత్ ఇప్పటి వరకు 24 సార్లు ఢిల్లీకి వెళ్లారు. పలువురు మంత్రివర్గ ఆశావాహులు సైతం ఢిల్లీలో లాబీయింగ్ చేసారు. కొందరికి పదవుల పైన హామీ దక్కింది. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతూ వచ్చారు. టీపీసీసీకి కొత్త అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్‌ను నియమించిన సమయంలోనూ మంత్రివర్గ విస్తరణ ఇక వెంటనే ఉంటుందనే సంకేతాలు వచ్చాయి. కానీ, పార్టీ అధినాయకత్వం మాత్రం అనుమతి ఇవ్వలేదు. కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు అయిన 11 రోజులకే మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ అనుమతి ఇచ్చింది. కానీ, తెలంగా ణలో మాత్రం ఇవ్వకపోవటం పైన చర్చ మొదలైంది.

ఈ నెలాఖరు లోగా :- ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్‌లో 6 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని చాలామంది నేతలు భావించారు. కానీ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి ఆరు నెలలు గడించింది. ఇప్పుడు ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుంటున్న వేళ మంత్రివర్గ విస్తరణ పైన మరోసారి చర్చకు వచ్చింది. ప్రస్తుతం రేవంత్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. మహారాష్ట్ర, జార?ండ్ కు ఈ నెల 20న ఎన్నికలు.. 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ ఫలితాల తరువాత తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని.. ఇప్పటికే ఈ మేరకు తాజా ఢిల్లీ పర్యటనలో రేవంత్ అనుమతి తీసుకున్నారని చెబుతున్నారు. దీంతో.. ఈ నెల చివరి వారంలో మంత్రివర్గ విస్తరణ పైన పార్టీ నేతలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. దీంతో, ఈ సారైనా విస్తరణ ఉంటుందా లేదా అనేది ఉత్కంఠ పెంచుతోంది.

## షెడ్యూల్ విడుదల కాకముందే వారికి న్యాయం చేయండి.. వైఎస్ షర్మిల ట్వీట్

అమరావతి : : ఆంధ్రప్రదేశ్ లో గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన విధానాన్నే గ్రూప్-ల పోస్టులలో కూడా పాటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉద్యోగ అభ్యర్థుల సమస్యలపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై రాష్ట్రంలోని గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు ని విజ్ఞప్తి చేస్తున్నామని, గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్ని, గ్రూప్ 1 మెయిన్స్ కి సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అలాగే జీవో నంబర్ 5 ప్రకారం 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీ కి ఉందని, ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉందని స్పష్టం చేశారు. అంతేగాక 89 పోస్టులకు మీరు ఇచ్చిన 1:50 రేషియో ద్వారా 4450 మంది మెయిన్స్ కి అర్హత పొందారని, 1:100 రేషియో లెక్కన పిలిస్తే మరో 4450 మందికి అవకాశం దక్కుతుందని అభ్యర్థులు ఆశ పడుతున్నట్లు తెలిపారు. గ్రూప్ 2, గ్రూప్ 1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్ లోనే పరీక్షలు నిర్వహించడం లాంటి కారణాలతో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్ 1 ఉద్యోగాలు మళ్ళీ పోతే ఇప్పట్లో ఇక నోటిఫికేషన్ ఉండదని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ఇక ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ని కలిసి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, మెయిన్స్ షెడ్యూల్ విడుదల కాకముందే అభ్యర్థుల విజ్ఞప్తులను పరిశీలించి, న్యాయం చేయాలని వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఐ

## ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య భారీ ఎన్‌కౌంటర్.. పెద్ద సంఖ్యలో నక్సల్స్ మృతి..!

మొదటి పేజి తరువాయి




ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది నక్సలైట్లు మర ణించి నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఎదురు కాల్పుల్లో పలువురు నక్సలైట్‌లు మరణించారని, ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద నక్సల్స్ ఆపరేషన్ అక్టోబర్ 4న అబుజ్మడ్ అడవుల్లో జరిగింది. నక్సలైట్లపై నిర్వహించిన ఆ యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లు మర ణించారు. ఎన్‌కౌంటర్ జరిగిన పది రోజుల తర్వాత అక్టోబర్ 14న మావోయిస్టులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ 31 మంది కాదని, మొత్తం 35 మంది అని పేర్కొన్నారు. అక్టోబర్ 18న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఆ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 38 మంది నక్సలైట్లు మరణించారని తెలి పారు.

# బీజేపీకి తాడో పేడో... బాబు పవన్ చేదోడు వాదోడు

మొదటి పేజి తరువాయి





తామే సీఎం పోస్టు తీసుకోవాలని బీజేపీ భావించడం అలా కుదరదని శివసేన పంతానికి పోవడంతో కూటమి చీలిపోయింది. / తనకు సిద్ధాంత పరంగా భిన్న ధృవాల్లాంటి కాంగ్రెస్ ఎన్సీపీలతో కలసిల్ శివసే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉద్ధవ్ ఠాక్రే అలా చీఫ్ మినిస్టర్ అయ్యారు అయితే ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టి బీజేపీ నేత ఫడ్నవీస్ ని సీఎం చేయాలనుకున్న బీజేపీకి ఏక్ నాథ్ షిండే రూపంలో ముఖ్యమంత్రి సీటు పోయింది. ఇక ఉప ముఖ్యమంత్రిగానే ఫడ్నవీస్ గడపాల్సి వచ్చింది. అయిదేళ్ళ పాలన ఎట్టకేలకు పూర్తి అయింది. బీజేపీ ఇమేజ్ కూడా దెబ్బ తిన్నది అని అంటున్నారు. ఇతర పార్టీలను చీల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ ఇపుడు ఎన్నికల్లో ప్రజల తీర్పు కోసం నిలబడింది. దానికి ముందే సంకేతాలు లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చేసారు అని అంటున్నారు. సాధారణంగా లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది. రాష్ట్ర ఎన్నికల్లో దెబ్బ తిన్నా తన బలం అలా నిరూపించుకుంటూ వస్తోంది. కానీ ఇపుడు చూస్తే సీన్ రివర్స్ అయింది. లోక్ సభ ఎన్నికల్లో శివసేన కాంగ్రెస్ ఎన్సీపీ కూటమి మెజారిటీ సీట్లను గెలుచుకున్నాయి. ఈసారి ప్రభుత్వం తమదేనని ధీమాతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీకి చావో రేవో లాంటి ఎన్నికలు తాడో పేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇక ప్రచారానికి ఈ నెల 18తో చివరి రోజు. దాంతో తన ఎన్డీయే మిత్రులు అందరినీ కూడా బీజేపీ వాడేసుకుంటోంది. ఏపీ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లారు అంటేనే బీజేపీకి వారు చేయాల్సిన రాజకీయ సాయం ఏమిటో అది ఎంత అనివార్యమో అర్ధమవుతోంది. ప్రత్యేకించి తెలుగు వారు ఉన్న చోటనే ఈ ఇద్దరు నాయకులు ప్రచారం చేయడం ద్వారా బీజేపీ వైపుగా ఆ ఓట్లను మళ్ళించాలని చూస్తున్నారు. ఏపీలో టీడీపీ కూటమి ఫుల్ ఫాం లో ఉంది. బాబు పవన్ జోడీ సక్సెస్ ఫుల్ గా ఉంది. అదే సక్సెస్ మంత్ర మహారాష్ట్రలో తెలుగు వారు ఉన్న చోట పనిచేస్తుందా అన్నదే చూడాల్సి ఉంది. మరో వైపు చూస్తే ఈసారి ఎలాగైనా మెజారిటీ సీట్లు గెలుచుకుంటే ప్రతిపక్షంలోకి శివసేన కాంగ్రెస్ ఎన్సీపీలను నెట్టడమే కాకుండా కూటమిలో మిత్రులు అయిన ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లను కూడా పక్కన పెట్టి సీఎం సీటు అధిరోహించాలని బీజేపీ ఆలోచిస్తోంది. దేశంలో అత్యంత సంపన్న రాష్ట్రంగా ఉన్న మహారాష్ట్ర ఎన్నికల్లో గెలవడం బీజేగెలవపీకి పెను సవాల్. ఈ సవాల్ లో నెగ్గితే కనుక బీజేపీకి తిరుగే లేదు. ఇక బాబు పవన్ తాము ప్రచారం చేసిన సీట్లలో కనుక బీజేపీకి సీట్లూ ఓట్లూ తెస్తే ఎన్డీయే కూటమిలో ఈ ఇద్దరికీ తిరుగు ఉండదని అంటున్నారు. మొత్తానికి చూస్తే మహారాష్ట్ర ఎన్నికల్లో తెలుగు బంధం ఎలా ఉంటుందో బాబు పవన్ ల రాజకీయ జోడీకి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాల్సిందే అని అంటున్నారు.

# ఇది శివాజీ పుట్టిన నేల మా సహనం పరీక్షించకండి

మొదటి పేజి తరువాయి



గౌరవం తెలపడానికి వచ్చాను. రాజ మాత జీజీయా భాయ్ నేర్పిన విలువలతో ఈ నేలకు మనస్ఫూర్తిగా నమస్కరించడానికి వచ్చానన్నారు. జనసేన ఏడు సిద్ధాంతాల్లో ఒకటైన ప్రాంతీయతను విస్మరించని జాతీయ వాదం అనే సిద్ధాంతానికి బాలాసాహెబ్ స్ఫూర్తి. ఏ విషయాన్ని అయినా ధైర్యంగా చెప్పడం.. నిర్మోహమాటంగా నిక్కచ్చిగా ఉండడం. అధికారంతో సంబంధం లేకుండా మన సిద్దాంతాలకు బలంగా కట్టుబడి ఉండడం బాలా సాహెబ్ ఠాక్రే గారి నుంచి నేర్చుకున్నానన్నారు.

మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్నో కీలక నిర్ణయాలు

గడచిన పదేళ్లుగా దేశంలో ఎన్డీఏ పాలనను గమనిస్తే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ కనబడుతుంది. దివ్య రామమందిరంతో అలంకరించిన ఆయోధ్య కనబడుతుంది. ప్రపంచ పటంపై.. తిరంగా రెపరెపలాడుతూ కనబడుతోందన్నారు. ఎన్డీఏ పాలనలో దేశ నలూములలను కలిపే రహదారులు కనిపిస్తున్నాయి. పల్లెపల్లెకు విస్తరించిన రోడ్లు కనబడుతోంది. గడచిన పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం 25 కోట్ల మంది భారతీయలను పేదరికం నుంచి విముక్తి చేసింది. 4 కోట్ల రైతులకు పంట బీమా అందించింది. పీఎం కిసాన్ ద్వారా 12 కోట్ల మందికి లబ్ది చేకూరింది. ముద్ర యోజన ద్వారా 30 కోట్ల మంది ఆడబిడ్డలకు చేయూత ఇచ్చింది. గత పదేళ్లలో హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా శ్రీ నితిన్ గడ్కరీ గారు 11 వేల కిలోమీటర్ల రహదారులు నిర్మించారు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నుంచి థానే వరకు 701 కిలోమీటర్ల సమృద్ధి మహామార్గాన్ని నిర్మించారు. ఇది మహారాష్ట్ర నవనిర్మాణంలో కీలక ఘట్టం. 2028 లోపు మహారాష్ట్రను లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ఇలాంటి గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. భారత దేశాన్ని ఐదు లక్షల ట్రిలియన్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మహారాష్ట్ర కీలకపాత్ర పోషించబోతోందని తెలిపారు.

సాధువుల్ని, సంతవుల్ని, సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వం మనకు కావాలి..!

మహారాష్ట్ర చరిత్రను చూస్తే ఎంతో మంది సనాతన ధర్మాన్ని రక్షించేందుకు కృషి చేశారు. అలాంటి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో పాల్ఘర్ లో సాధువులు వేడుకున్నా వదలకుండా చంపేశారు. విశాల్ ఘడ్ చారిత్రక ఖిల్లాను ఆక్రమించారు. ఒక వర్గం ప్రజలను శాంతింపచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. మనకి కావాల్సింది ఇలాంటి ప్రభుత్వాలు కాదు. సాధువుల్ని, సంతవుల్ని, సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వం మనకు కావాలి. మహారాష్ట్ర వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాడిన దుర్గాలన్నీ దక్షిణ భారతాన్ని హిమాలయ పర్వతంలా కాపాడాయి. ఆక్రమణ దారుల్ని రానివ్వకుండా చేశాయి. దీంతో దక్షిణ దేశంలో దేవాలయాలు కూల్చలేకపోయారు. దానికి నేను మహారాష్ట్ర నేల, వీరులకి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. విశాల్ ఘఢ్ ఖిల్లా అన్యాక్రాంతం అయిపోయింది. ఆక్రమణదారులు కైవసం చేసుకున్నారు. ఛత్రపతి శివాజీ పోరాడింది వీరి మీదే. ఇప్పుడు మరోసారి పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం మరాఠా భాష, సంస్కృతి కోసం మనమంతా కలసి పని చేయాలని పవన్ పిలుపునిచ్చారు.

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాం: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఎన్డీయే కూటమి సీఎంలతో మోదీ భేటీ అయ్యారని... ఆ సమావేశం నాలుగు గంటల సేపు కొనసాగిందని చంద్రబాబు తెలిపారు. 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం కావాలని ఆ సమావేశంలో మోదీ అందరి అభిప్రాయాలను తీసుకున్నారని చెప్పారు. ఏపీలో 2029 ఎన్నికల కోసం తాము ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ టీడీపీ, జనసేన, బీజేపీలను కలిపారని చెప్పారు. దాని ఫలితాన్ని ఎన్నికల్లో మనం చూశామని అన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని తాము ముందుగానే ఊహించామని చెప్పారు. కూటమిలో ఎలాంటి సమస్యలు లేవని... అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని అన్నారు. కూటమి సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుందని చెప్పారు.సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని... మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి వారిని ఉపేక్షించకూడదని అన్నారు.ఐ

## ఇంట్లో అవి ఉంటే ప్రభుత్వ పథకాలు బంద్.. పూర్తి క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం!


హైదరాబాద్ : తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్ లను నియమించారు. వీరు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో వారందరి విషయాలను అడిగి తెలుసుకుని సర్వే చేస్తున్నారు.. ఇకపోతే ఈ సర్వేకు రాష్ట్రవ్యాప్తంగా కాస్త వ్యతిరేకత కూడా వస్తున్న సంగతి తెలిసిందే. కొంతమంది ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించి ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలను తెలియజేయగా మరికొందరు మాత్రం మా వ్యక్తిగత విషయాలు మీకెందుకు తెలియచేయాలి అంటే ప్రశ్నిస్తున్నారు.ఇలా పూర్తి వివరాలను తెలియజేయకపోవడమే కాకుండా తమ ఇంట్లో కారు లేదా కరెంట్ బిల్లు అధికంగా వచ్చిన ఫ్రిడ్జ్ కూలర్లు వంటివి ఉంటే ప్రభుత్వ పథకాలు రాకుండా చేస్తారని అందులో భాగంగానే ఈ సర్వే అంటూ కొంతమంది ఈ సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇలా సమగ్ర కుటుంబ సర్వే గురించి వస్తున్నటువంటి ఈ తప్పుడు వార్తలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు.తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ఒక చారిత్రాత్మకమైన సర్వే అని తెలిపారు. ఈ సర్వే కారణంగా ప్రతి ఒక్కరు కూడా వారి పూర్తి వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని అయితే ఈ విషయాలన్నింటిని కూడా చాలా గోప్యయంగా ఉంచుతామని తెలిపారు. తమకు సమాచారం ఇవ్వటం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క పథకం కూడా ఆగిపోదు వీలైతే మరిన్ని పథకాలు రావడానికి కూడా అవకాశం ఉంటుందని వెల్లడించారు.ఈ సర్వేకు ఎలాంటి రాజకీయాలతో పనిలేదు ఈ సర్వే విషయంపై కేబినెట్ ఆమోదం వచ్చిన తర్వాతనే సర్వే చేయడం ప్రారంభించామని తెలిపారు. ఈ సర్వే లో భాగంగా ఇంటింటికి వచ్చిన ఎన్యూమరేటర్ల పట్ల దుర్భాషలాడిన లేదా వారిపై దాడి జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం హెచ్చరించారు. ఇక చాలామంది బ్యాంక్ ఖాతా గురించి అడిగితే చెప్పడం లేదని మేము బ్యాంక్ డీటెయిల్స్ ఎక్కడ తీసుకోలేదని కేవలం బ్యాంక్ ఖాతా ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నట్టు ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే పట్ల సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఉగ్రవాదులు భారత్ ను భయపెట్టలేరు : ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి

ముంబయి పేలుళ్ల కథనాలకు వీక్షించిన ఆయన ఈ ఘటనపై స్పందించారు. ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలు ఎగ్జిబిషన్ లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయ భయంగా బతుకుతున్నారు. వారు మనల్ని భయపెట్టలేరని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని.. ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందన్నారు. ప్రజల కోసం ప్రజలచే అభివృద్ధి అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యం అన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయాణిస్తున్నామన్నారు.

## హెూంవర్క్ కోసం ప్రశ్నిస్తే చచ్చిపొమ్మని చెప్పిన గూగుల్ ఏఐ.. విద్యార్థి షాక్!




న్యూఢిల్లీ : హెూంవర్క్ కోసమని గూగుల్ ఛాట్ బోట్ ను ఆశ్రయించిన ఓ విద్యార్థికి షాకింగ్ అనుభవం ఎదురైంది. తన హెూంవర్క్ కు అవసరమైన సలహాలు ఇవ్వకపోగా 'నువ్వు భూమికి బరువు.. ప్లీజ్ నువ్వు చచ్చిపో ప్లీజ్' అంటూ గూగుల్ ఛాట్ బోట్ జవాబిచ్చింది. దీంతో గ్రాడ్యుయేషన్ చేస్తున్న ఆ విద్యార్థి షాక్ కు గురికాగా అతడి సోదరి భయాందోళనలతో వణికిపోయింది. తన దగ్గర ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలన్నీ బయటపడేయాలని ఆ టైంలో భావించానని చెప్పింది. వృద్ధుల్లో సాధారణంగా ఎదుర్కొనే సమస్యలకు సంబంధించి గూగుల్ ఛాట్ బోట్ జెమినీని అడిగినట్లు సదరు విద్యార్థి తెలిపాడు. తొలుత మామూలుగానే సాగిన చాటింగ్.. కాసేపటికి జెమినీ అసాధారణంగా జవాబులివ్వడం మొదలు పెట్టిందని చెప్పాడు. 'నువ్వేమీ స్పెషల్ కాదు, అంత ముఖ్యమైన వ్యక్తివీ కాదు. నీ అవసరం కూడా పెద్దగా లేదు. నీవల్ల టైంవేస్ట్ తప్ప మరేమీ లేదు. సమాజానికి బరువు తప్ప మరేమీ కాదు. భూమ్మీద పారుతున్న మురికి కాలువ లాంటి వాడివి. ఈ ప్రపంచానికి నువ్వొక మరక లాంటి వాడివి.. ప్లీజ్ చచ్చిపో ప్లీజ్' అంటూ జవాబివ్వడంతో తనకు నోటమాట రాలేదని చెప్పాడు. పక్కనే ఉండి ఇదంతా చూస్తున్న అతడి సోదరి మాత్రం విపరీతంగా భయాందోళనలకు గురైంది. వెంటనే ఆ ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను కిటికీలో నుంచి బయటకు విసిరేయాలని అనిపించినట్లు ఆమె తెలిపింది. దీనిని గూగుల్ కంపెనీకి ఫిర్యాదు చేయగా.. అప్పుడప్పుడూ ఛాట్ బోట్ అలా నాన్సెన్సికల్ గా జవాబిస్తుందని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారని ఆ విద్యార్థి, అతడి సోదరి తెలిపారు.

# మూసీ మురికి కి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే కారణం

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ ఫినిష్ చేస్తామన్నారు. ఓ సారి చరిత్రలోకి తొంగు చూడు రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ను ఫినిష్ చేస్తామన్న వాళ్లు ఎక్కడ ఉన్నారో తెలుస్తుందన్నారు. వాళ్లతోనే కాలేదు. నువ్వు ఎంత? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంకో ఓ శక్తి అని, ఆయనే ఈ తెలంగాణను తీసుకురాకపోయి ఉంటే రేవంత్ రెడ్డికి సీటు సీటు ఉండేదా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లాద్రి నాయుడు, షేక్ అరిఫ్ తమ అనుచరులతో కలిసి శనివారం కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో భవన్ లో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో ఒట్టు వేసి దేవుళ్లను సైతం మోసం చేసిన మొదటి వ్యక్తి అని అని విమర్శించారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిందని ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదన్నారు.

ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు సిగ్గుందా?:

మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు పంపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నస్తున్నాడని మూసీ బాధిత ప్రాంతాల్లో పర్యటించామని కేటీఆర్ అన్నారు. 40, 50 ఏళ్ల నుంచి ఉన్న మీ భూములకు రిజిస్ట్రేషన్లు చేసి ట్యాక్స్ లు కట్టించుకొని కబ్జాదారులు అంటారా? అని ప్రశ్నిస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు మొత్తానికి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ కు స్పందించి మూసీ పక్కన పండుకుంటామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. మూసీని బీఆర్ఎసే మురికి కూపం చేసినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని నిజానికి మూసీ మురికి కూపం కావటానికి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే కారణం అన్నారు. మహాత్మా గాంధీని విగ్రహాన్ని అడ్డుపెట్టుకొని శిఖండి రాజకీయాలు చేస్తామంటే మంచిది కాదన్నారు. మూసీ మూటల్లో మీ వాటా ఎంత? అని నిలదీశారు. నేను జైలుకు పోతే వందలాది మంది కేసీఆర్, కేటీఆర్ లు పుట్టుకొస్తారని ఇప్పడే పోరాటం మొదలైంది. మరో నాలుగేళ్లు ఈ కాంగ్రెస్ తో పోరాటం చేయాల్సి ఉందన్నారు. ప్రకాష్ గౌడ్, అరికేపుడి గాంధీలకు సిగ్గుందా? ఏ పార్టీ లో ఉన్నారో చెప్పే దమ్ముందా? రాజేంద్రనగర్ లో ఉప ఎన్నిక రావటం ఖాయం అన్నారు. ప్రకాశ్ గౌడ్ పార్టీ మారి రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడని పైరవీల కోసం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పార్టీ మారినప్పటికీ పార్టీ కోసం కార్యకర్తలు బలంగా నిలవటం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. కష్టాలు ప్రతి మనిషికి వస్తాయి. మనకు కూడా వచ్చాయి. కానీ వాటిని మనం గట్టిగా ఎదుర్కోవాలన్నారు. 2000 సంవత్సరంలో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒక్కరే ఉన్నారని 24 ఏళ్లలో ఇంతింతై వటుండింతే అన్నట్లుగా రాష్ట్రం నలుమూలలా బీఆర్ఎస్ బలంగా మారిందన్నారు.

రేవంత్ రెడ్డిని విమర్శిస్తే బీజేపీ ఎంపీలకు రోషం ఎందుకు?:

కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎం అయిపోయిందని ప్రధాని మోదీ అన్నారు. మరి ఎందుకు విచారణ జరపకుండా మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మేము అమృత్ టెండర్ల గురించి ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు సమాధానం లేదన్నారు. కాంగ్రెస్ కు బీజేపీ రక్షణ కవచంగా మారింది. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సహాయక మంత్రిగా మారారని విమర్శించారు. మేము రేవంత్ రెడ్డి ని తిడితే బీజేపీ ఎంపీలకు రోషం వస్తోందని, బండి సంజయ్, రఘునందన్ రావు, విశ్వేశ్వర్ రెడ్డి, అర్వింద్ లు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. అసలు వాళ్లు బీజేపీ లో ఉన్నారా కాంగ్రెస్ లో ఉన్నారా? లేక రేవంత్ బీజేపీలో ఉన్నాడా? అని ప్రశ్నించారు.

## రోడ్లు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించి
# పూర్తి చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్



ఎటపాక నవంబర్ 16జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, గుండాల,రాయనపేట గ్రామ పంచాయతీల పరిధిలోని అంతర్గత రహదారుల నిర్మాణం కొరకు సచివాలయ అధికారులను, ఎటపాక ఎంపిడిఓ ఆఫీసులో అధికారులను కలిసి రహదారులు నిర్మించాలని,సిపిఎం పార్టీ గుండాల,రాయనపేట గ్రామ పంచాయతీల పరిధిలోని నాయకులతో కలిసి శనివారం దరఖాస్తులు సమర్పించడం జరిగింది. గుండాల లోని హైవే దగ్గరున్న బస్ స్టాప్ నుండి గుండాల కాలనీ మీదుగా ఎర్రబోరు వరకు, రాయనపేట పంచాయతీ పరిధిలోని కె.ఎన్.పురం ఆశ్రమ హై స్కూల్ నుండి సెయింట్ యాన్స్ స్కూల్ జంక్షన్ వరకు తారు రోడ్లు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారులను డిమాండ్ చేయటం జరిగింది.త్వరగా రోడ్లు నిర్మించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాడుతామని అధికారులకు సిపిఎం నాయకులు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎటపాక మండల కార్యదర్శి కామ్రేడ్ ఐ.వి,పార్టీ మండల కమిటీ సభ్యులు, రాయనపేట పంచాయతీ మాజీ సర్పంచ్ కామ్రేడ్ ఇరపా సత్యం, ఎటపాక మండలం డివైఎఫ్ఐ నాయకులు,గుండాల గ్రామ పంచాయతీ 10వ వార్డు మెంబర్ కామ్రేడ్ నూతలపాటి సుధాకర్ రావు,ఎటపాక మండలం డివైఎఫ్ఐ నాయకులు కామ్రేడ్ పసుపులేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా లో ప్రభుత్వ అధికారులను
## కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారా జిల్లా కలెక్టర్ చెప్పాలి

డా జాడి రామరాజు నేత



కన్నాయిగూడెం /నవంబర్ 16(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడితు ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలం గుర్రవుల కేంద్రం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రాభించడానికి ఏమి అర్హాత లు ఉన్నాయో జిల్లా కలెక్టర్ చెప్పాలని అన్నారు అదేవిదంగా తెలంగాణ రాష్ట్రము లో ములుగు జిల్లాలో ఉన్నారా లేక ప్రభుత్వ అధికారులు ఉన్నారా లేక కాంగ్రెస్ పార్టీ లో ప్రభుత్వ అధికారలు విలీనం అయ్యారో జిల్లా కలెక్టర్ చెప్పాలని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికార్ల విధానం మారక పోతే ప్రజల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం లు చెప్పడతామణి బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న అంబటి. ..



పొన్నూరు నవంబర్ 16. జనం రిపోర్టర్: గుంటూరు పట్టణంలోనీ శ్రీనివాసరావు పేటలోనీ రేపల్లె పట్టణానికి చెందిన కామిశెట్టి రమేష్ మాతృమూర్తి దశ దినకర్మ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని ఆమె చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులగణనలో కురుమలను
## వేరుగా,యాదవులను వేరుగా నమోదు చేయాలి

కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ



కరీంనగర్,జనం రిపోర్టర్,నవంబర్ 16: తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న కులగణన (సమగ్ర కుటుంబ సర్వే ) లో కురుమ కులం వేరుగా, యాదవ కులం వేరుగా నమోదు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ ఒక ప్రకటణలో అధికారులకు విన్నవించారు.వీటిని ప్రత్యేకముగా చెప్పవలసి రావడానికి గల కారణము ఏమిటంటే గతంలో కొన్ని సందర్భాలలో కురుమలు, యాదవులు ఒకటే కులం అని ప్రచారంలో ఉన్నందున, వాస్తవంగా కురుమలు బి సి "బి"సీరియల్ నంబర్ 11, యాదవులు బి సి "డి" సీరియల్ నంబర్ 33, కానీ కొందరు కురుమలు యాదవ్ అని పేరు చివరన పెట్టుకున్నందున, కొన్ని ఏరియాలలో కురుమల ఇంటి పేరు గొల్ల అని ఉన్నందున, యాదవులు కూడా గొర్రెలను కాయడం వలన, ఇలాంటి తప్పులు జరగడానికి అవకాశం ఉన్నది. వాస్తవంగా కురుమలు, యాదవులు అన్నదమ్ముల వలే కలిసి మెలిసి ఉన్నప్పటికినీ కులపరంగా కురుములు వేరు యాదవులు వేరు ఒకరికి ఒకరు పిల్లలను ఇచ్చుకునే సాంప్రదాయం లేదు, పెళ్లిళ్లు చేసుకుని ఆచారం కూడా లేదు. కానీ సమాజంలో చాలా మంది కురుమలు, యాదవులు ఒకటే అని అనుకొనుచున్నారు. కురుములు శివ భక్తులైతే (అడ్డబొట్టు) యాదవులు విష్ణుభక్తులు (నిలువు బొట్టు) సాంప్రదాయ ప్రకారం యాదవుల కుల వృత్తి ఆవుల, గేదెల పెంపకం పాడి పాలు పెరుగు, కురుమలకు , యాదవులకు తేడా బీరప్ప స్వామి పేరును కురుమలు మాత్రమే పెట్టుకొందురు, బీరప్ప స్వామి కళ్యాణోత్సవాలను కురుమలు మాత్రమే జరుపు కొందరు, కురుమలు లేని గ్రామాలలో యాదవులు ఎక్కడ కూడా బీరప్ప స్వామి కళ్యాణోత్సవాలు జరుపుకోరు. ముఖ్యంగా గొర్రెల ఉన్ని కట్ చేసి గొంగళ్లు తయారు చేసేవారు కురుమలకు మాత్రమే. యాదవ్ లంటే యెదు వంశం, కురుమ కురి అంటే గొర్రె అని అర్థం, తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో (కుల గణన)అధికార యంత్రాంగం ఇట్టి విషయాన్ని గుర్తించి కురుమలను కురుమలుగా, యాదవులను యాదవులుగా నమోదు చేయవల్సినదిగా, వేరువేరని గుర్తించవలసిందిగా విన్నవించు చున్నాము. గతంలో ఉల్ బోర్డ్, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలు కురుమలకు మాత్రమే ఉండేవారానికి ఆయన అన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు**



చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 16: చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు చొప్పదండి మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను చొప్పదండి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.తదనంతరం స్వీట్లు పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోత్తురి మహేష్,కౌన్సిలర్ కొట్టే అశోక్, పట్టణ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, వొల్లాల కృష్ణహరి, ముద్దసానిరంగన్న, మునిగల సుధాకర్, విద్యాసాగర్ రావు,మావురపు రాములు,పెద్ది రాజేందర్,మార్కెట్ వైస్ చెర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్స్, మహిళ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో దేశం అభివృద్ధి పైపు దూసుకెళ్తోంది

**మూలమల్ల లో పర్యటించిన పాలమూరు ఎంపీ డీకే అరుణ**

క్రీడా ప్రాంగణ ప్రహరీ గోడ నిర్మాణం కోసం పది లక్షలు ప్రకటించిన ఎంపీ



అమరచింత ఆత్మకూర్ వనపర్తి జిల్లా నవంబర్ 16 జనం రిపోర్టర్: భారతీయ జనతా పార్టీ పరిపాలనలో దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా దేశాయి పద్మజా రెడ్డి రెండెకరాల విలువైన స్థలాన్ని ఇవ్వడం పట్ల ఆమె అభినందించారు. క్రీడా ప్రాంగానికి ప్రహరీ గోడ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుండి రూపాయలు 10 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. మూలమల్ల రహదారి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందని మోడీకి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు రూరల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి వనపర్తి జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్ కుమార్ జీ బీజేపీ నాయకులు వల్లభదాస్ అనిల్ గౌడ్ అమరచింత పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ బీజేపీ నాయకులు మేర్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్
# కార్యదర్శి గా దాసరి శ్రీనివాస్ ఎన్నిక.....



రామగుండం /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి గా దాసరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి సివిల్ డిపార్టుమెంటు డెలిగేట్ ల సమావేశం లో దాసరి శ్రీనివాస్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు. సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల ఫలితంగా నేడు కార్మిక వర్గం అనేక హక్కులు అనుభవిస్తున్నారని వారు పేర్కొన్నారు. కార్మికుల హక్కులను సాధించడం లో ఏఐటియుసి ముందుండి పోరాడుతుందని వారు తెలిపారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, సిద్దమల్ల రాజు, దొంత సాయన్న, సోహెల్, ఎం.చక్రపాణి, నాయిని శంకర్, ఆకునూరి శంకరయ్య, ఏ.వి.ఎస్ ప్రకాశ్, వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, తోట చెంద్రయ్య, ఇగురపు రమేష్, బండారి కనకయ్య, తోట మల్లేశ్, రంజిత్, మల్బూర్, డి.సమ్మయ్య, కృపాకర్ రెడ్డి, రాజనర్స్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం గోదావరిఖని జనగామ తొమ్మిదవ డివిజన్లో వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** జనగామ 9వ. డివిజన్ లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని, మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి, డీలిమిటేషన్ తో ముడి పెట్టవద్దు...



రామగుండం /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచేందుకు మహిళా సాధికారికను సాధించేందుకు ఉద్దేశించిన నారీ శక్తివంతం ఆక్ట్ 2023 ను తక్షణమే అమలు చేసి, దేశ పార్లమెంటులో మహిళ మేధో శక్తిని వినియోగంలోకి తీసుకువచ్చి, దేశ అభివృద్ధిలో చట్టాలు చేయడంలో మహిళల భాగస్వామ్యాన్ని తక్షణమే వినియోగంలోకి తేవాలని,భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం రోజున పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో జిల్లా మహాసభ తిరుమల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ... డీలిమిటేషన్ పేరుతో 2029 దాకా రిజర్వేషన్లు వాయిదా వేయకూడదని తక్షణమే 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని తెలిపారు. పితృ స్వామికి ఆధిపత్యం పోయి మాతృ స్వామికి వ్యవస్థ రావాలని, అందుకు భారత జాతీయ మహిళా సమాఖ్య తన ఉద్యమాలను ఉధృతం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఇచ్చినటువంటి గ్యారెంటీలను వెంటనే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్లు ఇందిరా మహిళా శక్తి సంఘాలకు ఇవ్వాలని నిర్ణయించడాన్ని భారత జాతీయ మహిళా సమఖ్య స్వాగతిస్తుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు 90% రుణాలను బ్యాంకర్లు ఇవ్వాలని, 10% మహిళా సంఘాలు భరించాలని సూచించడం మహిళలు మహిళా సంఘాలు స్వయం సమృద్ధి చెందడానికి దోహదపడతాయని తెలిపారు. నవంబర్ 23 ,24 తేదీలలో హైదరాబాదులో భారత జాతీయ మహిళా సమాఖ్య నిర్మాణ కౌన్సిల్ జరుగుతుందని తెలిపారు. సభ్యులు సకాలంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం మాట్లాడుతూ.. యూనివర్సిటీ లలో గంజాయి మహమ్మారి ప్రవేశించడం, దేశ భవితకు విచ్ఛిన్నం అని వీటిని అరికట్టడంలో కాలేజి యాజమాన్య లు దృష్టి పెట్టాలని, ర్యాగింగ్ ను అరికట్టాలని మత్తు పదార్థాల మత్తులో యువత జీవితాలను నిర్వీర్యం చేసుకొంటూ, మహిళలపై హింసకు పాల్పడుతున్న రని, వీటిని నిషేధించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు.మల్లయ్య తదితరులు పాల్గోన్నారు ఈ మహాసభలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగంది గౌర వ అధ్యక్షురాలిగా ఓదెమ్మ ,అధ్యక్షురాలిగా విజయ ,ప్రధాన కార్యదర్శి గా రమ, ఉపాధ్యక్షురాలు గా తిరుమల, సుజాత,సౌజన్య, సహాయ కార్యదర్శులుగా రేణుక, విజయ లక్ష్మి, లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు మోహన్, పట్టణ కార్యదర్శి కనకరాజ్ తదితరుల పాల్గోన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి .....



రామగుండం /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంటింటి సర్వే, ఎలిగేడు మార్కెట్ యార్డు, ఇంటింటి సర్వే , దూళికట్ట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమశాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100% కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు మండల తహసిల్దార్ బషీర్, అదనపు డిఆర్డిఓ రవికుమార్,ఎంపీడీవో భాస్కర్ రావు, ఏఓ ఉమాపతి, ఏపీఎం సుధాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ లో కొత్తగా నిర్మించే యూనిట్ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి....


-ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్....



రామగుండం /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** ఎన్టీపీసీ ప్లాంట్ విస్తరణలో భాగంగా 70% స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , అదేవిధంగా భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వయసు పరిమితి దాటినవారికి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి లో కాంట్రాక్టర్లు ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి రోజుకి 12 గంటలు పని చేపించి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ,అదే విధంగా కాంట్రాక్ట్ మారినకొద్దీ కార్మికులను మార్చుతూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి, లంచాలు తీసుకుని కార్మికులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారు, కాంట్రాక్టు మారినకానీ కార్మికులను పని నుండి తీసివేయకుండ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరుతూ,ఈ యొక్క సంఘటనలు కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నప్పటికీ కార్మికుల పక్షాన నిలబడవలసిన కొన్ని కార్మిక సంఘాలు కాంట్రాక్టులకు వత్తాసు పలుకుతూ, వారి మనుగడ కొనసాగించడం గమనార్హం...ఎన్టీపీసీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు మెరుగైన వైద్యం, మౌలిక వసతులు కల్పించాలని ,కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలని, స్థానికులకు 70% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎన్టీపీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేదంటే స్థానిక నిరుద్యోగ యువకులని , భూ నిర్వాసితులని ఏకం చేసి నిరంతర ఆందోళనలో చేపడుతామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్ట తేజేశ్వర్, కొట్టే తిరుపతి, బండి అశోక్, అనిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని బకాయదారుల నుండి వసూళ్లు రాబట్టుటకు సన్నహాలు...

**మండల తహసీల్దార్ కార్యాలయం అధికారులు సన్నద్ధమవుతున్నారు....**




రామగుండం /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని బకాయదారుల నుండి వసూళ్లు రాబట్టుటకు రామగుండం నగర పాలక సంస్థ కఠిన చర్యలు తీసుకొనున్నది. ఇప్పటికే పెద్ద మొత్తం లో బకాయ పడిన వారి జాబితా రూపొందించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడంతో ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం రామగుండం మండల తహశీల్దార్ ఫారమ్ 1, 2, 4 నోటీసులు జారీ చేశారు . దీంతో కొందరు స్పందించడంతో రూ 24, 69,529.00 మేర మొండి బకాయలు వసూళ్లయ్యాయి. మరి కొంత మంది మొండి బకాయదారులపై చర్యలు చేపట్టడానికి జాబితా రూపొందించారు . అందులో నవంబర్ 2024 నాటికి ప్రదానంగా పెద్ద మొత్తంలో బకాయపడిన వారి జాబితా :....

1.శ్రీ నగర్ కాలనీ ఇ.నెం. 6-1-1/1/2, లోటస్ ఎమ్.బి.ఎ కాలేజ్ రూ. 15,26,561.00, 2.మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-115, నారా యణ, సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, గురువరెడ్డి, రూ. 24,81,668.00, 3.మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-117 వీరాంజనేయ ఇండస్ట్రీస్, రూ. 18,99,498.00, 4. అల్లూరు ఇ.నెం. 11-2-62, ఫణి జూనియర్ కాలేజ్, రూ. 9,26,077.00, 5.అల్లూరు ఇ.నెం. 11-3-1/%రూ% ముక్క నర్సింహ మూర్తి, తండ్రి. రాజమల్లు, రూ. 26,26,729.00, 6. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం.11-7-518, ఐ. శివ రెడ్డి, రూ. 12,13,854.00, 7.8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం. 11-7-621, కాసర్ల పాపయ్య, తండ్రి. రామస్వామి, రూ.2,71,730.00, జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు మొండి బకాయదారుల ఆస్తులను జప్తు చేసి వేలం వేయడానికి రామగుండం మండల తహసీల్దార్ కార్యాలయం అధికారులు సన్నద్ధమవుతున్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో భోజనం పంపిణీ



పొదిలి /**నవంబర్ 16(జనం రిపోర్టర్):** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు భోజనమస్తు కల్పిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొదిలి శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాకులు మిగిలిన భోజనం మాత్రమే కాకుండా తానే స్వయంగా 70 మందికి భోజనం పెడతామని చెప్పడం జరిగింది భోజనాన్ని ప్రతి శనివారం లాగానే ఈరోజు కూడా ఫౌండేషన్ వారికి అందజేయడం జరిగింది భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారు ప్రకాశం జిల్లా పొదిలిలోని కాలేజీ రోడ్లో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహారావు సహాయకులు నరసింహారావు మరియు దాదా తదితరులు పాల్గొన్నారు

# ఆర్.బి.యస్.కె.కార్యక్రమం....



మాచవరం /నవంబర్ 16(జనం రిపోర్టర్): రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం ఈరోజు మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలోని. డి.డబ్యు.స్కూలు యస్సీ.కాలనీ యం పి పి.మేయిన్ స్కూలు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలునిర్వహించారు. విద్యార్థుల బరువు ఎత్తు రక్తం యొక్కశాతం పరీక్షలు మరియు మానసిక శారీరక లోపాలను గుర్తించి రిపోర్ట్ ను ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఎ.జ్యోతి.ఆశా కార్యకర్తలు కోటేశ్వరి నాగలక్ష్మి.రత్న కుమారి పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె /నవంబర్ 16(జనం రిపోర్టర్): రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ నవంబర్ 18నా కలెక్టరేట్ వద్ద ధర్నా డిమాండ్స్ తెలియ పరుస్తూ రేపల్లె అర్బన్ మెడికల్ ఆఫీసర్ గారికి వినతిపత్రం అందజేసిన ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు... రేపల్లె అర్బన్ మెడికల్ ఆఫీసర్ ఎస్.రమేష్ గారికి వినతిపత్రం సమర్పించినా సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి ఆశవర్కర్ల సమస్యలు పరిష్కారంకోసం 2024,ఫిబ్రవరిలో మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్రప్రభుత్వ కుటుంబ సంక్షేమశాఖ అధికారులు,యూనియన్ నాయకులతో జరిపినా చర్చలో కుదిరినా ఒప్పందాలు వెంటనే విడుదలచేయాలని 9 నెలలు కావస్తున్న జీవోలు విడుదల కాకపోవడంతో ఆశావర్కర్లు తీవ్రఆందోళన గురవుతున్నారని,ఈకాలంలో అనేకమంది ఆశావర్కర్లు రిటైర్మెంట్ చేశారు 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వయసుకు పెంపుదలా చేసి జీవో రాకపోవడం వలన ఆశవర్కర్లను రిటైర్మెంట్ చేయడం వల్ల అనేకమంది రొడ్డునపడుతున్నారు,దీనికితోడు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అందడంలేదని అన్నారు.ఇదే కాలంలో ఆశావర్కర్లు అనేకమంది మరణించారు.వీరికి భీమసౌకర్యం కూడా వర్తించలేదు,ఫీల్డ్ వర్క్,సెంటర్ వర్క్,పనిచేయని సెల్ ఫోన్ తో మెజార్టీ ఆశావర్కర్లు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు,ఒక గంట పర్మిషన్ కోసం ఒకరోజు సెలవు కోసం అధికారుల దయాదాక్షిపై ఆధారపడాల్సి వస్తుందని సెలవు కావాలంటే ప్రత్యామ్నాయంగా మరో ఆశవర్కర్ పేరు సూచించి ఆమెతో వర్క్ చేయించేట్లయితేనే సెలవు తీసుకోమని అధికారులు చాలచోట్ల ఇబ్బందులకు గురిచేస్తున్నారు,ఆశవర్కర్ ఆరోగ్య సమస్యలతో ఒకటి రెండు రోజులు సెలవు తీసుకుంటే తన వర్క్ మళ్లీ తిరిగి తానే చేయాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నా సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు, ఒప్పంద జీవోలు విడుదల కాకపోవడంతో ఆశవర్కర్లు నానాటికి తీవ్ర మానసిక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు,జీవోల విడుదల కోసం నవంబర్ 18న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరుగుతున్న ధర్నాలో భాగంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల ఆందోళన కార్యక్రమానికి ఆశ వర్కర్లందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియన్ రేపల్లె పట్టణ అధ్యక్షురాలు టి.బుజ్జి,ఎస్తేర్ రాణి, కమలాదేవి,మల్లేశ్వరి తదితర ఆశ వర్కర్స్ పాల్గొన్నారు...

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా

## సీనియర్ విలేకరులను సత్కరించిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా,జగ్గంపేట /నవంబర్ 16(జనం రిపోర్టర్): జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శనివారం జగ్గంపేట కృష్ణవేణి థియేటర్ లో విలేకరులను జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘనంగా సత్కరించారు. జాతీయ పత్రికా దినోత్సవం రోజున విలేకరులను గుర్తించి వారికి సముచిత ప్రాధాన్యం కల్పించి ఘనంగా సత్కరించడం పై విలేకరులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ విలేకరులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారన్నారు. కుటుంబాలను సైతం పక్కనపెట్టి కేవలం ప్రజా సమస్యలపైనే పోరాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటున్న పత్రికా విలేకరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విలేకరులు అంటే తమకు ఎప్పుడు అపారమైన గౌరవం అని విలేకరులకు తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విలేకరులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ వృత్తి నిర్వర్తించుకోవచ్చని రమేష్ పేర్కొన్నారు.

# చొప్పదండి ఫాక్స్ లో 71 వ సహకార వారోత్సవాలు




చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 16: సహకార వారోత్స వాలలో భాగంగా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో శనివారం రోజున సంఘ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి రామానుజాచార్యుల హాజరయ్యారు. వారితో పాటుగా రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనారెడ్డి,సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ పాల్గొన్నారు.సంఘం దేశంలోనే మంచి గుర్తింపు పొందిందని దీనికి సహకరించిన పాలకవర్గం రైతులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సహకార సంఘంలో కేవలం అప్పులు ఇచ్చి వసూలు చేయడమే కాకుండా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తామని రైతులకు అవసరమైన నిత్యావసరాలు అనగా పప్పులు, పసుపు, మిర్చి తదితర సామానులు ప్యాక్ చేసి సంఘం నుండి అందించడం త్వరలోనే జరుగుతుందని దీనికి సంబందించిన ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, అలాగే ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రం అతి త్వరలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారితో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు వారు మాట్లాడుతూ రైతులు సహకార సంఘం అంటే తమదిగా భావించి సంఘం అందించే అన్ని రకాల సేవలు పొందాలని అవసరమైన సేవల గురించి అడిగి పాలకవర్గానికి సూచించి తగు సేవలు అందుకోవాలని తెలిపారు. సంఘ సభ్యుల డిపాజిట్లు ఇతర బ్యాంకులలో కాకుండా సహకార సంఘం లోని పొదుపులు చేసుకోవాలని సూచించారు, ఇతర బ్యాంకుల కంటే సహకార సంఘంలో వడ్డీ ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. రైతులు కేవలం వరి పంటనే కాకుండా పప్పు దినుసులు, మరియు ఇతర పంటల వైపు మొగ్గు చూపాలని ఆధునిక పద్ధతుల ద్వారా సాగుచేసి అధిక మొత్తంలో లాభాలు పొందాలని సూచించారు. కేవలం వ్యవసాయమే కాకుండా వ్యవసాయ అనుబంధాలైనటువంటి పాడి, కోళ్ల పెంపకం కూరగాయల పంటల సాగు మరియు ఇతరత్రా వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు రైతులు మారాలని అప్పుడే అధిక లాభాలు గడించడం జరుగుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు గురువారం ఆనంద్ రెడ్డి, నాంపల్లి మల్లయ్య, లంబు రాజీ రెడ్డి, సత్తు నరసయ్య మంగళారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ ,బండారి కొమురయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి ,కార్యదర్శి కళ్యాణ్ తిరుపతిరెడ్డి సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ డిమాండ్



/నవంబర్ 16(జనం రిపోర్టర్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం అమరచింత మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ ఎఫ్ ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ మాట్లాడుతూ అమరచింత ఎస్సీ హాస్టల్ లో కాంపౌండ్ వాల్ లేక పోవడం వల్ల చాలామంది విద్యార్థులు ఇబ్బందులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు రూమ్స్ లకు పాములు వస్తున్నాయని అన్నారు విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కానీ ఎటువంటి ప్రయోజనం జరగలేదని అన్నారు. కాంపౌండ్ నిర్మాణంపై అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. విద్యార్థులు పోరాటాలు చేసి సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థుల ఎస్సీ హాస్టల్ స్థానిక సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఎస్ఎఫ్ఐ సంఘం మీకు ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. తక్షణమే హాస్టల్లో ఉన్నటువంటి కాంపౌండ్ నిర్మాణంపై అధికారులు స్పందించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని లేదంటే లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సాయి, వెంకటేష్ జనార్ధన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం




చొప్పదండి,జనం రిపోర్టర్,నవంబర్ 16 : చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్ర అనాధ ఆశ్రమంలో అనాథ వృద్దులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్ను సంతోష్ రెడ్డి, కాసు వేణుగోపాల రాజు, బండారి ఆంజనేయులు, గజ్జెల అశోక్, బండారి సంపత్, పేరుక శ్రీనివాస్ మరియు జాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు శారీరక దారుఢ్యంతో

## పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి..

### రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,




నవంబర్ 16,(జనం రిపోర్టర్) : 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి మరియు 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 17వ తేదీ వరకు నిర్వహించునున్న 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి మరియు 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ తైక్వాండో, కరాటే, కుంఫు,లాంటి క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని, అలాగే స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతాయని అన్నారు.ముఖ్యంగా ఆడ పిల్లల తలిదండ్రులు ఇలాంటి క్రీడలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు.పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రణాళికద్వార గ్రమస్వరాజం

రేపల్లె నవంబర్ 16 జనం రిపోర్టర్ : గ్రామపంచాయతీలు ప్రజా ప్రణాళికల ద్వారా గ్రామ స్వరాజ్యం సాధించవచ్చునని ఎంపీడీవో ఎం శోభ రాణి తెలియజేశారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి అభివృద్ధి దేంగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దాలని నిర్ణయం చేసుకున్నాయని ఉన్నతాధికారులు తెలియజేశారన్నారు. ప్రభుత్వ ఇచ్చే నిధులను ప్రణాళికాబద్ధంగా ఖర్చులు పెట్టాలని సూచించారు గ్రామ సచివాలయాలు వద్ద లేదా పంచాయతీ కార్యాలయాలు వద్ద ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వాటి ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు కార్యాలయ సిబ్బంది ఈవోపీఆర్డి పాల్గొన్నారు

## ఏడాది కాలంలోనే అభివృద్ధిలో

## మార్పు చూపిస్తాం ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు /నవంబర్ 16(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా మండవల్లి , ముదినేపల్లి, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్యంలోని కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు అభివృద్ధిలో మార్పు చూపిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. మండవల్లి, ముదినేపల్లిలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కమ్మిలి విఠల్ రావు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు... పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు డిసెంబరులో, చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు జనవరిలో





ప్రారంభించడానికి తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ఎంపీ తెలిపారు. జల్ శక్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు ఎంపి పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత రాష్ట్రంలో యువనేత నారా లోకేష్, ఏలూరు పార్లమెంటు పరిధిలో తాను బాధ్యతలు తీసుకున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు.

# దేశ నిర్మాణంలో పత్రిక పాత్ర కీలకం

### ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్



కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 16): దేశ నిర్మాణానికి ముఖ్య భూమిక పోషించడంలో కీలకపాత్రను పత్రిక కలిగి ఉందని ఉమెన్ రైట్స్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ అన్నారు. నవంబర్ 16న జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... ప్రజలకు. ప్రభుత్వాలకు వారదులుగా స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి పునాదులు వేసి నాలుగో స్తంభంగా నిలవడం గొప్ప పరిణామమని అన్నారు. నేడు పత్రిక సోదరుల కృషి. పట్టుదల వెలకట్టలేనిదని. చీకటి. పగలనక ఇక్కడ ఎలాంటి సంఘటనలైన సమాచారాన్ని సేకరించి ప్రజలకు. అటు అధికారుల కళ్ళకు కట్టినట్టు చూయించి. అధికారుల్లోని అన్యాయాలను వెలికి తీయడంలో పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



గుడిబండ /నవంబర్ 16(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులు అయినటువంటి గాడిచర్లహరి సర్వోత్తమరావు, ఎస్సార్ రంగనాథన్,లను స్మరించుకుంటూ గుడిబండ రిటైర్డ్ హెచ్ఎం బాబయ్య మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఇబ్రహీం మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ప్రతిరోజు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## సి.సి.గిరి గ్రామంలో వైభవమైన జానపద సంగీత కార్యక్రమం



గుడిబండ:/నవంబర్ 16(జనం రిపోర్టర్): పి.సి.గిరి గ్రామంలో శనివారం శ్రీలింగార్య అచల ఆశ్రమంలోని కార్తీక పౌర్ణమి సందర్భంగా కన్నడ సాంస్కృతిక శాఖ వారిసహకారంతో జానపద,సంగీత వివిధ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,కోలాటలు శోభన,పాఠాలు,పౌరాణిక,జానపద గీతాలు,డ్రామావంటి, సాంస్కృతిక,కార్యక్రమాలు,ఎంతోగాను ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో ఆశ్రమం పిఠాధిపతులు ద్యావరప్ప, సంగీత కళాకారులూ నాగరాజు,మరిస్వామి ఆశ్రమం ప్రతినిధులు,రాజన్న, చిక్కన్న, అంపేగౌడ్, హనుమంతప్ప,గంగమ్మ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## బోరుగడ్డ అనిల్ నీ వెంటనే శిక్షించాలి

## లోకేష్ యువసేన నాయకులు బుడిపుటీ సురేష్



వేలేరుపాడు/నవంబర్ 16(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా విలేరుపాడు మండలం పోలీస్ స్టేషన్ కు బూరుగడ్డ అనిల్ నీ తరలించారు. అనంతరం పోలవరం డిఎస్పి విచారణ చేపట్టారు.లోకేష్ యువసేన నాయకులు బుడిపుటి సురేష్ బూరుగడ్డ అనిల్ ని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా నాయకుల జోలికొస్తే అడ్డంగా నరికేస్తాం అని హెచ్చరించారు. గత ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు నారా చంద్రబాబు నాయుడు ని నారా లోకేష్ ని పవన్ కళ్యాణ్ ని మరియు వారి కుటుంబ



సభ్యులను ఇష్టానుసారంగా తిట్టిన వాడిమీద రెండు నెలల క్రితం మా వేలేరుపాడు మండలంలో బోరుగడ్డా అనీల్ పై కేసు పెట్టడం జరిగింది వేలూరుపాడు పోలీస్ స్టేషన్ కి వాడిని తీసుకొచ్చిన సందర్భంగా వాడిని వెంటనే ఉరితీయాలని లేకపోతే మాకు అప్పజెప్పండి అని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసులకు కూటమి నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీస్ వారికి కూటమి నాయకులకు తోపులాట జరిగింది దస్తగిరి రాణి అనే టిడిపి కార్యకర్త ఫిర్యాదు మేరకు జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం బోరుగడ్డ అనిల్ పై విచారణ చేపట్టిన పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరావు, కుక్కునూరు సిఐ రమేష్ బాబు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, లోకేష్ యువసేన నాయకులు బుడపుటి సురేష్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు, చీమల వెంకటేశ్వరరావు, అరెస్ట్ అయిన అనీల్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## బూచేపల్లితో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల

### ఘన స్వాగతం పలికిన వరుడు కుటుంబ సభ్యులు



(కనిగిరి నవంబర్ 16 జనం రిపోర్టర్ ): కనిగిరి మండలం దిరిశవంచ పంచాయితీ సర్పంచ్ గుంటూరి వెంకటేశ్వర్లు మరియు లక్ష్మీ నరసమ్మ ల కుమారుడు గుంటూరి మల్లికార్జునరావు వివాహ వేడుకలు శనివారం జరిగాయి. ఈ వివాహవేడుకలకు ప్రకాశం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ లు పాల్గొని నూతన వరుడుని ఆశీర్వదించారు.వీరికి వరుడు కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,వైసీపీఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్ర రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల గురవయ్య వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి,సాయి పబ్లిక్ స్కూల్ ముక్కు వెంకటేశ్వర రెడ్డి, పోష్పన్ సభ్యులు చింతం శీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచి గొబ్బిళ్ళ శ్రీను,సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,హనుమంతం పాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ సర్పంచి ప్రసాద్ రెడ్డి, కోలా విలియం, కోలా రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

### గవదకట్ల వారి వివాహ వేడుకలో

## పాల్గొన్న దద్దాల నారాయణ యాదవ్



(కనిగిరి నవంబర్ 16 జనంరిపోర్టర్ ): కనిగిరి నగర పంచాయతీ పాతూర నందు గవద కట్ల పెద్ద నారాయణ రమాదేవిల కుమార్తె నవీన వివాహ వేడుకలు శనివారం జరిగాయి. ఈ వివాహ వేడుకలలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు ఈ సందర్భంగా వధువుకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైసీపీఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సాయి పబ్లిక్ స్కూల్ ముక్కు వెంకటేశ్వర రెడ్డి, కోప్షన్ సభ్యులు చింతం శీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచి గొబ్బిళ్ళ శ్రీను, పదో వార్డ్ కౌన్సిలర్ దాసరి మురళి రాగలగడ్డ కృష్ణయ్య, సయ్యద్ రసూల్,సయ్యద్ కాలక్, తదితరులు పాల్గొన్నారు

## ఏపి మంత్రులను కలిసిన తెలుగు యువత నాయకులు





ఎటపాక /నవంబర్ 16(జనం రిపోర్టర్): ఏపి మంత్రులను ఎటపాక తెలుగు యువత నాయకులు శనివారం కలిసినారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులను డోల వీరాంజనేయ స్వామి వారిని కలిసి ఏజెన్సీలో గిరిజనులకు మాత్రమే గృహాలు కేటాయిస్తున్నారని,అలాగే గిరిజన ఇతరులకు కూడా గృహాలు కేటాయించాలని కోరారు.వెంటనే స్పందించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.విద్యుత్ శాఖ మంత్రీ గొట్టిపాటి రవికుమార్ ని కలిసి ఎటపాక మండల కేంద్రంలో త్రీఫేస్ లైన్ కావాలని కోరారు. వెంటనే వారు స్పందించి పాడేరు ఎస్సీ తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించినారు.జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీ కలిసి పోలవరం సమస్యల గురించి భూ ప్యాకేజీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని ,ఎటపాక నుండి కన్నాయిగూడెంకు ఐదు కిలోమీటర్ల పరిధిలో కరకట్ట మంజూరు చేయాలని కోరినారు. దీనికి మంత్రులు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు నలజాల శ్రీకాంత్,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, ఎటపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్,ఎటపాక మండల ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎం టి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఛాంపియన్ ప్రకాష్ 11..




కుత్బుల్లాపూర్, నవంబర్ 16 ( జనం న్యూస్ ప్రతినిధి ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ హెచ్ఎంటి గ్రౌండ్ లో నిర్వహించిన హెచ్ఎంటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఈనెల14,15 రెండు రోజులు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఈ పోటీలలో 6 టీమ్ లు ప్రకాష్ 11, క్రేజీ ఫ్రెండ్స్, సంతు బ్లాస్టర్స్ , హెచ్ఎంటి రైజర్స్,పటేల్11, మజిసా క్రికెట్ క్లబ్ జట్లు పాల్గొన్నాయి. మజిసా క్రికెట్ క్లబ్, ప్రకాష్ 11 జట్లు ఫైనల్ కు చేరాయి. శుక్రవారం ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా జరగగా ప్రకాష్ 11 జట్టు విజేతగా నిలిచింది. రెండవ స్థానంలో మజిసా క్రికెట్ క్లబ్ జట్టు నిలిచింది. టోర్నమెంట్ నిర్వాహకులు నాగరాజు, ఫయాజ్ పిలుపుమేరకు ముఖ్య అతిథులుగా హాజరైన జీడిమెట్ల సిఐ మల్లేశం ఫైనల్ మ్యాచ్ కు హాజరై మ్యాచ్ తిలకించి అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్సై ప్రేమ్,అన్నిజట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




పోలవరం/నవంబర్ 16(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో ఉన్న పలు ప్రధాన సమస్యల గురించి శాసనసభలో మాట్లాడిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఐటీడీఏ కి మొన్న బడ్జెట్ లో నిధులు కేటాయించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.. ఐటీడీఏ కి నూతన %గూ% ని నియమించాలని తెలిపారు, ఐటీడీఏ ద్వారా గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని, ట్రైకార్ లోన్స్ గిరిజనలకు అందించాలని తెలిపారు.. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చెందేలా ప్రణాళికను తీసుకురావాలని తెలియజేసారు.. రోడ్లు, ఇల్లు, కరెంట్ సమస్యలు ఉన్న గిరిజన గ్రామాలను అభివృద్ధికి తీసుకురావాలని కూటమి ప్రభుత్వానికి తెలియజేసారు...

# ఎమ్మెల్యే స్టికర్ వాహనంతో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

### సచివాలయం ఉద్యోగినంటూ దందాలు

### కేసు నమోదు... ముద్దాయిల అరెస్ట్

రేపల్లె, నవంబర్ 16 జనం రిపోర్టర్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అనుచరులమటూ వాహనంపై ఎమ్మెల్యే స్టిక్కర్ తో సంచరిస్తున్న యువకుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. రేపల్లె పట్టణము 3 వార్డ్ కు చెందిన దేవగిరి రవి శంకర్ అను అతనికి రెండు నెలల క్రితము వెలగపూడి లోని సచివాలయము వద్ద ఎన్టీఆర్ జిల్లా గన్నవరం మండలము నిడమానూరు గ్రామానికి చెందిన మోర్ల మహిదర్ గౌడ తానూ సచివాలయము లో ప్రభుత్వ ఉద్యోగినిని, మంత్రులతోనూ, హై కోర్ట్ లో జడ్జి ల తౌను పరిచయాలు ఉన్నాయని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని వలవేసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది అన్నారు. నాలుగు లక్షల రూపాయలు ఇస్తే సచివాలయము లో కాంట్రాక్ట్ బేసిక్ పై ఉద్యోగము ఇప్పిస్తాను, తరువాత దానిని పర్మినెంట్ చేపిస్తానని నమ్మించి పట్టణంలోని మూడో వార్డుకు చెందిన దేవగిరి రవిశంకర్ వద్ద డబ్బులు తీసుకున్నాడు. ఈనెల 14వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో మూర్ల మహేందర్ టి ఎస్ ఓ 9ఇ జడ్ 1133 నంబర్ గల ఫార్చ్యూనర్ కారు లో వచ్చాడు. మహిళలు తీసుకువచ్చిన కారుపై ఎమ్మెల్యే-90 రేపల్లె అనే కార్ పాస్ ఉన్నట్లు గమనించిన దేవగిరి రవిశంకర్ ఈ కారు ఎక్కడదని నిలదీయడంతో అక్కడి నుంచి నిందితుడు పారిపోయాడని చెప్పారు. ఏపీ లెజిస్లేచర్ సెక్రటరీ సంతకాన్ని ఫోర్జరీ చేసి స్టిక్కర్ ను టి ఎస్ ఓ 9 ఇ జడ్ 1133 కారు లోపల వైపు అంటించుకుని తిరుగుతున్నా ఆ కారును అసాంఘిక కార్యక్రమాలకు, ఇతర అవసరాలకు వాడుకుంటున్నట్లు విచారణలో తేలింది అన్నారు. మోర్ల మహేందర్ పై పట్టణ సీఎం మల్లికార్జునరావు ఆదేశాల మేరకు ఎస్ఐ రజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నకిలీ ఎమ్మెల్యే స్టిక్కర్ వాడుతున్న మహిదర్ కు మరో రెండు కార్లు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. దొంగ పాసులతో విఐపి ల పేరు చెప్పి తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## తెదేపా అధిష్ఠానం పై గుర్రు మంటున్న తెలుగు మహిళలు.



పొన్నూరు నవంబర్ 16. జనవరి రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ తెలుగు మహిళ నాయకులు తెదేపా అధిష్టానం పై శనివారం పొన్నూరు తెదేపా కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నూరు ఎమ్మెల్యేగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 6 పర్యాయాలు గెలిచిన మంత్రివర్గంలో కానీ నామినేటెడ్ పదవుల్లో కానీ స్థానం కల్పించకపోవడం పై వారు దుయ్యబట్టారు. నమ్మకానికి నిబద్ధతకు మారుపేరైన ధూళిపాళ్లనును అధిష్టానం విస్మరించడం పై పలు ఆరోపణలు చేశారు.

### మండల అధ్యక్షుడి జన్మదినం సందర్భంగా

# వృద్ధాశ్రమంలో అన్నదానం





చొప్పదండి,జనం రిపోర్టర్,నవంబర్ 16: చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్ర అనాథ ఆశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్ను సంతోష్ రెడ్డి, కాసు వేణుగోపాల రాజు, బండారి ఆంజనేయులు, గజ్జెల అశోక్, బండారి సంపత్, పేరుక శ్రీనివాస్ మరియు జాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి కి విరాళం



చొప్పదండి, జనం రిపోర్టర్,నవంబర్ 16: చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధి కి రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన బద్దం మల్లవ్వ - లచ్చి రెడ్డి,బద్దం స్వప్న - మహిపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు 10,116/- రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, పోరండ్ల భాస్కర్, ఎలిగేటి రాములు, దుంపేటి కొండయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయోద్యమకారుల సేవలు స్మరణీయం



నార్పల/నవంబర్ 16(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు కూడా గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాధికారిని జీవన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల హరిసర్వోత్తమ నాయుడు, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్సార్ రంగనాథ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. వారు అందించిన సేవలను స్మరించారు. కార్యక్రమంలో సీనియర్ పాటుకులు ప్రసాద్, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యూత్ కమిటీ



రామడుగు, జనం రిపోర్టర్, నవంబర్ 16: రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కళ్లెం చిరంజీవి కొద్ది రోజుల క్రితం మరణించగా కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి సోషల్ మీడియా వేదికగా సహాయం చేయాలని బేడ బుడగ జంగం యూత్ సభ్యులు కోరగా దానికి పలువురు స్పందించి 37108 రూపాయల ఆర్థిక సహాయం పంపగా అట్టి రూపాయలను యూత్ సభ్యులు శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుటుంబ దీన పరిస్థితి చూసి స్పందించి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పురాణం రమేష్, ప్రధాన కార్యదర్శి విభూది రమేష్, కోశాధికారి కళ్లెం తిరుపతి, కమిటీ సభ్యులు కళ్లెం శివాజీ, కుమార్, సాయి, సంపత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ పారిశుధ్య

## నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలి.....

కోటి నాలుగు లక్షల రూపాయలతో పారిశుద్ధ్య వాహనాల ప్రారంభం...

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం /నవంబర్ 16(జనం రిపోర్టర్): రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని ఎంఎల్ఏ రామగుండం రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాలు సామాగ్రిని ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రామగుండం నగరం శుద్ధిగా మార్చేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని అన్నారు. గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో నగరంలో స్పష్టమైన మార్పు తీసుకువస్తామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.



ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అధికారులతో సహకరించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే పారిశుద్ధ సిబ్బందితో పాటు మనము మన వంతు పాత్ర పోషించాలని అన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విధంగా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, బయట చెత్త వేయకుండా సంబంధిత సిబ్బందికి మాత్రమే అప్పగించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కోటి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 త్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను ప్రారంభించుకున్నామని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు, సామాగ్రి వినియోగిస్తూ నగరం పరిధిలో పారిశుధ్య నిర్వహణ పెంచాలని అన్నారు. మన నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం..

""వైసీపీ నేతలు అంబటి,మోదుగుల.




పొన్నూరు /నవంబర్ 16(జనం రిపోర్టర్): గుంటూరు పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ లో శనివారం గుంటూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నూరు నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు, గుంటూరు,పల్నాడు పార్లమెంట్ జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు నియోజకవర్గం సమన్వయ కర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టం కొరకు రాబోయే రోజుల్లో పలు అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసుకొని పార్టీ పటిష్టత కోసం మనమందరం పాటుపడాలని తద్వారా ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కనాయకుడు ,కార్యకర్తలు అందరూ కలిసి సంఘటితంగా పోరాడుదాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు సంబంధించిన జడ్పీటీసీలు, ఎంపీపీలు లు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

### తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని

## వెంటనే కొనుగోలు చేయాలి..... అదనపు కలెక్టర్ డి.వేణు




/నవంబర్ 16(జనం రిపోర్టర్): మంథని// మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదు....

- గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్....

## గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు....

రామగుండం /నవంబర్ 16(జనం రిపోర్టర్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధి రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో, జె ఎన్ టి యు ఎచ్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీహెచ్ గర్ల్స్ గోదావరిఖని అశోక్ నగర్, శ్రీ చైతన్య డిగ్రీ %ఽ% పీజీ కాలేజ్ గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (గర్ల్స్ ) గోదావరిఖని, ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ క్లియర్ స్కూల్ జ్యోతి నగర్ ఎన్టిపిసి, జడ్పీహెచ్ ఎన్టిపిసి మొత్తం 07 సెంటర్లలో అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు.

అభ్యర్థులకు సూచనలు:-

పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 8:30 గంటల నుండి ఉదయం సెషన్కు , మధ్యాహ్నం 1:30 నుండి మధ్యాహ్నం సెషన్కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, పరీక్ష మొదలు సమయం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ధాన్యం కొనుగోళ్లేవి?

రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు సకాలంలో అమ్ముడుపోకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తున్నది.నాలుగు నెలలపాటు కంటికి రెప్పలా కాపాడుకుని నాలుగు పైసలు ఇంటికి తెచ్చుకోవడానికి ఎన్ని వ్యయప్రయాసలు పడాలో ఒక్క రైతులకే తెలుసు. విత్తనాలు వేసే దగ్గర నుంచి పంట కోత వరకు అప్రమత్తంగా లేకపోతే అంతే సంగతులు. వెనుకట ధాన్యం ఇంట్లోని గుమ్మిలో నిండుగా ఉంటే సంక్రాంతి పండుగ ఘనంగా చేసుకునే ఆనవాయితీ. విత్తనాలు నకిలీ, పురుగు మందులు నకిలీ, ఎరువులు నకిలీ, దానిపైనా అలివిగాని యాంత్రీకరణ రైతును కుంగదీస్తున్నది. అంతా బాగుంది అనుకునేలోపే అకాల వర్షాలు పంటలను కబలిస్తున్నాయి. ఇప్పుడు వానాకాలం. దాదాపు 80 శాతం పంటలు పొలాల నుంచి కళ్లాలకు చేరాయి. రాష్ట్రంలో కొన్ని చోట్ల కోతలు ఇప్పటికే పూర్తికాగా, మరి కొన్ని ఇంకా జరుగుతూనే ఉన్నాయి. సాక్షాత్తు కొనుగోళ్ల విషయంలో సర్కారు ఉమ్మడి జిల్లాల వారిగా ఐఏఎస్ అధికారులను నియమించినా పరిస్థితి చక్కబడలేదు. రైతులు కళ్లాలు, మార్కెట్ యార్డుల దగ్గర రోజుల తరబడి వేచిఉండక తప్పని దుస్థితి. వరికోతలు పూర్తయినా కొనుగోళ్లు మాత్రం ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కిలా ఉంది. వ్యవసాయాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. పంటల కోతల ప్రారంభం నుంచే కొనుగోళ్లకు సన్నాహాలు చేయాల్సిన సర్కారు, అవి దాదాపు పూర్తయినా వేగం పుంజుకోలేదు. దీంతో కళ్లాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం వానలకు తడిసి ముద్దవుతున్నది. కొన్నిచోట్ల మొలకెత్తే పరి స్థితి. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియోకాన్ఫరెన్స్ పెట్టినా, పౌర సరఫరాల శాఖతో మంత్రి సమీక్షలు చేసినా పరిస్థితి కొలిక్కి రాలేదు. కళ్లాలు, మార్కెట్ యార్డుల్లో కనీస సౌకర్యాలు లేవు. రైతులకు సర్కారు సరఫరా చేయాల్సిన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అవసరాలకు అనుగుణంగా అందుబాటులో లేవు. అలాగే ఒక్కసారి రైతు ధాన్యం విక్రయించాక, దాని బాధ్యత ఇక సర్కారుదే. అక్కడి నుంచి రవాణా చేసు కోవాల్సింది అధికారులే. ధాన్యం కొనలేమంటూ మిల్లర్లు చేతులేత్తేస్తే ఇటు వ్యవసాయ శాఖ, అటు పౌరసరఫరాల శాఖ ఏం చేస్తు న్నట్టు? యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? తగినంత మేర యంత్రాంగాన్ని ఏర్పాటు చేసు కోవాల్సిన బాధ్యత సర్కారుదే కదా? ఇప్పటికే పెట్టుబడులందక ప్రయివేటు వడ్డీలు తెచ్చి అష్టకష్టాలు పడుతున్న రైతాంగాన్ని, ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు కొనుగోళ్లల్లో జరుగు తున్న అలస్యం నష్టం చేస్తున్న మాట వాస్తవం కాదా? మనది వ్యవ సాయ ప్రధానమైన రాష్ట్రమైనా, రైతులు తమ ఉత్పత్తులను అమ్ము కోవడానికి పడే అవస్థలెన్నో. రాష్ట్రంలోని 276 యార్డులున్నాయి. ప్రధాన కేంద్రాలైన వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, జమ్మికుంట, కేసముద్రం, జగిత్యాల, మహబూబాబాద్ తదితర మార్కెట్లో ద్వారా ఏడాదికి రూ.120 కోట్లు వస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అలాగే ఆయా యార్డుల్లో ధాన్యం నిల్వ కోసం గోదాములేవు. స్థలాలు ఉన్నా నిర్మాణం చేపట్టలేదు. గత బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం అదే పరిస్థితిని కొనసాగి స్తుందా? కేవలం 54 యార్డుల్లోనే ఎలక్ట్రానిక్ తరహా విధానం అమలవుతుండటం గమనార్హం. కొన్ని చోట్ల వే బ్రిడ్జిలు లేవు. మరికొన్ని చోట్ల ఉన్నా, అవి పనిచేయవు. కొనుగోలు కేంద్రాలు ఎన్నున్నా, పని జరగకపోతే రైతల కేంటి ప్రయోజనం? తొలిసారిగా 91.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రభుత్వం గొప్పగా చెబుతున్నది. కానీ ఆచరణేది ? రైతులు సున్నిత మనస్కులు అంటూనే కొను గోళ్లకు సరిగ్గా ఏర్పాట్లు చేయకుండా వారి మనస్సును నొప్పిస్తున్నది. పండిన ప్రతి గింజనూ కొంటామంటూనే అందుకు తగ్గట్టుగా సన్నాహాలు చేయకపోవడం దారుణం. గతంలో అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని సర్కారు అంటున్నది, మంచిదే. మరి ప్రత్యామ్నాయ ఏర్పాట్లేవి? కేవలం సన్నాలకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తూ, దొడ్డు బియ్యానికి ఇవ్వకపోవడాన్ని రైతులు తప్పుబడుతున్నారు. అక్టోబరు మొదటి వారంనుంచే కొనుగోలు చేస్తామన్న పౌరసరఫరాల శాఖ మంత్రి, ఇప్పటికీ కొనుగోళ్ల వేగాన్ని పెంచడంలో విఫలమయ్యారు. ఇది నిజంగా రైతులను వంచించడమే.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి చెత్తను బయట వేయకుండా పారిశుద్ధ్య వాహనాలకు

# సిబ్బందికి అందించి ప్రజలు సహకరించాలి.....

## ఎమ్మెల్యే ఎం ఎస్ . రాజ్ ఠాకూర్....



రామగుండం/నవంబర్ 16(జనం రిపోర్టర్): నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి చెత్తను బయట వేయకుండా పారిశుద్ధ్య వాహనాలకు , సిబ్బందికి అందించి ప్రజలు సహకరించాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ 49. 85 లక్షలతో 8 ఆటో ట్రాలీలు , రూ 39.81 లక్షలతో 5 ట్రాక్టర్లు , రూ 8.40 లక్షలతో మూడు రంగుల చెత్త డబ్బాలు , రూ 6.00 లక్షలతో వీల్ బారోలు కొనుగోలు చేయగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణ లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్ కుమార్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు జిల్లా కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) సమక్షంలో పచ్చ జెండా ఊపి ఆయన వాటిని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నగరం మార్పు దిశగా పయనిస్తున్నదని త్వరలోనే రామగుండం నగరం ఒక పరిశుభ్రమైన అబివృద్ధి చెందిన రామగుండం గా రూపుదిద్దుకుంటుందని అన్నారు. రామగుండం నగరంలో పర్యావరణ పరిరక్షణ కొరకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెడి పోయిన పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాలను ప్రవేశపెట్టి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో రామగుండం నగరాన్ని క్లీన్ %ఌ% గ్రీన్ రామగుండం గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ మాట్లాడుతూ వాహనాల కొరతతో పారిశుద్ధ్య నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా కొత్త వాహనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , పెద్దేల్లి తేజస్విని , నగునూరి సుమలత , శంకర్ నాయక్ , ధాతు శ్రీనివాస్ , సాగంటి శంకర్ , ముస్తాఫా , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , దుబాసి మల్లేష్ , పొన్నం లక్ష్మణ్ , సలీం , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ . రామన్ , అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు మౌళిక వసతుల కల్పించడం , వాటిని నిర్వహించడం , అభివృద్ధి చేయడం వంటి పనుల్లో స్థానిక ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి , ఎన్టిపిసి , ఆర్ ఎఫ్ సి ఎల్ పాలుపంచుకోవాలని రామగుండం నగర శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం మేయర్ బంగి అనిల్ కుమార్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ తో కలిసి వివిధ అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తమ క్వార్టర్ల తో పాటు పరిసర డివిజన్ ల లోని ప్రైవేట్ ఇళ్ళల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణ , వీధి దీపాలు తదితర సేవలు అందించాలని అన్నారు. అలాగే సి ఎస్ ఆర్ నిధులు కూడా నగర అభివృద్ధికి కేటాయించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమవుతున్న కూడళ్లలో జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. అడ్డుగా ఉన్న టవర్లు, విద్యుత్ స్తంబాలను తరలించాలని అన్నారు. వారం రోజుల్లోగా ఒక క్రమ బద్దమైన ప్రణాళిక రూపొందించుకొని నగర పాలక సంస్థ తో సమన్వయం చేసుకొని ఆయా ప్రభుత్వరంగ సంస్థలు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త , పొడి చెత్త గా వేరు చేయడంతో పాటు రీ సైకిలింగ్ కూడా చేయాలని అన్నారు. వీధి దీపాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. కొత్త గా ఏర్పాటు చేసిన వీధి లైట్లు వెలగడానికి విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మండల తహాశీల్దార్ కుమార స్వామి , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , సింగరేణి ఆర్ జి వన్ , ఆర్ జి టూ అధికారులు వర ప్రసాద్ , జితేందర్ సింగ్ , ఎర్రన్న ఎన్ టి పి సి అధికారులు సూర్య నారాయణ , ప్రవీణ్ చౌదరి , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు వెంకట రెడ్డి , వంశీ కృష్ణ , ట్రాన్స్ కో అధికారులు ప్రభాకర్ , శ్రీనివాస్ , రమేష్ , పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# టోకు ధరల దరువు

## - నాలుగు నెలల గరిష్టానికి డబ్ల్యూపీఐ- ఆలూ, ఉల్లి ఘాటు



న్యూఢిల్లీ: దేశంలో ధరల రాకాసి కోరలు చాస్తోంది. టోకు, రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఎగిసిపడుతోంది. హెచ్చు ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. ఇందుకు నిదర్శనం టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యూపీఐ) నాలుగు నెలల గరిష్టానికి, రిటైల్ వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ 14 మాసాల గరిష్టాలకు చేరడమే. ప్రస్తుత ఏడాది అక్టోబర్లో టోకు ద్రవ్యోల్బణం సూచీ 2.36 శాతానికి పెరిగిందని గురువారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ రిపోర్టో తెలిపింది. ఆహారోత్పత్తులు, కూరగాయలు, ఆహారం తయారీ, ఇతర రంగాల ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగాయి. 2024 సెప్టెంబర్లో డబ్ల్యూపీఐ 1.84 శాతంగా ఉండగా.. 2023 అక్టోబర్లో మైనస్ 0.26 శాతంగా నమోదయ్యింది. మొత్తం డబ్ల్యూపీఐలో ఆహారోత్పత్తుల వాటా 24.38 శాతంగా ఉంది. గడిచిన అక్టోబర్లో వీటి ద్రవ్యోల్బణం 11.59 శాతం ఎగిసింది. ఇంతక్రితం సెప్టెంబర్లో 9.47 శాతం పెరిగింది. కాగా.. గతేడాది అక్టోబర్ 3.21 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదయ్యింది. 'ఈ ఏడాది అక్టోబర్లో ఆహారోత్పత్తులు, ఆహారం తయారీ ఉత్పత్తులు, మెషనరీ, పరికరాలు, మోటార్ వాహనాలు తదితర ఇతర తయారీ రంగాల ఉత్పత్తుల ధరలు పెరిగాయి. ' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గడిచిన నెలలో ముఖ్యంగా ఆలు, ఉల్లి ద్రవ్యోల్బణం సూచీ వరుసగా 78.73 శాతం, 39.25 శాతం చొప్పున ఎగిశాయి. తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 1.50 శాతం పెరిగింది. ఈ సూచీ ఇంతక్రితం నెలలో 1 శాతంగా ఉంది. రిటైల్ వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ)కి అధిక ఆహారోత్పత్తుల ధరలు ఆజ్యం పోశాయి. ఈ ఏడాది అక్టోబర్లో సిపిఐ 6.21 శాతానికి ఎగిసి.. 14 నెలల గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెప్టెంబర్ నెలలో 5.49 శాతంగా ఉండగా.. గతేడాది అక్టోబర్లో 4.87 శాతంగా నమోదయ్యింది. గడిచిన అక్టోబర్లో రిటైల్ ఆహార పదార్థాల ధరలు 10.87 శాతానికి ఎగిశాయి. గతేడాది ఇదే అక్టోబర్ నెలలో ఆహార పదార్థాల ధరల సూచీ 6.61 శాతంగా నమోదయ్యింది. హెచ్చు ద్రవ్యోల్బణం కీలక వడ్డీ రేట్ల తగ్గింపునకు ప్రధాన అడ్డంకింగా మారనుంది. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలతో సమీప భవిష్యత్తులో ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం కష్టమే. దీంతో ఇప్పటికే అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణగ్రహీతలకు నిరాశే ఎదురుకానుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# సత్వర కార్యాచరణకు అనువుగా లేని ముసాయిదా

## - కాప్ 29లో వాతావరణ నిధిపై కొనసాగుతున్న దేశాల కసరత్తు
## - పేద దేశాలకు ఏడాదికి లక్ష కోట్ల డాలర్లు ఇవ్వాలని విజ్ఞప్తులు





బాకూ : వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన వాతావరణ నిధిపై ముసాయిదా సత్వర కార్యాచరణకు ఏ మాత్రమూ అనువుగా లేదని పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేలా కొత్త ఆర్థిక లక్ష్యాలతో ముసాయిదా వుండాలని వర్ధమాన, నిరుపేద దేశాలు భావిస్తున్నాయి. బుధవారం 34పేజీలతో సుదీర్ఘంగా వెలువడిన ముసాయిదా తీరుతెన్నులపై లైక్ మైండెడ్ దెవలపింగ్ కంట్రీస్ (ఎల్ఎండిసి) గ్రూపు, అరబ్ గ్రూపు, ఆఫ్రికన్ గ్రూపు పెదవి విరిచాయి. అత్యంత తీవ్రంగా వున్న వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనడానికి పేద దేశాలకు సాయపడేందుకు ఇప్పుడే నిధులు అందచేయాలని లేదా తర్వాత కాలంలో మరింత ఎక్కువ మొత్తాలు ఇవ్వాల్సివస్తుందని చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు గురువారం హెచ్చరించారు. ఏడాదికి లక్ష కోట్ల డాలర్లు వుండాలని ఎల్ఎండిసి గ్రూపు సూచించింది. 1.1 ట్రిలియన్ల డాలర్లుగా వుండాలని అరబ్ గ్రూపు కోరుతుండగా, 1.3 ట్రిలియన్ డాలర్లుగా వుండాలని ఆఫ్రికన్ గ్రూపు కోరుతోంది. పేద దేశాలు హరిత ఇంధనం వైపునకు పూర్తిగా మళ్ళేందుకు వీలుగా ఈ దశాబ్దం చివరి వరకు ఏడాదికి లక్ష కోట్ల డాలర్లుచొప్పున పేద దేశాలకు అవసరమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. గత మూడు రోజులుగా ముసాయిదా, నిధి పొందికపై చర్చలు జరుగుతున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. పదే పదే పలు అంశాలు పునరావృతం కావడమే కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈ ముసాయిదా ప్రాతిపదికన పనిచేయడం కష్టమని పలు దేశాలు భావిస్తున్నాయి. తొలుత బాన్లో 34పేజీలతో ముసాయిదాను రూపొందించారు. కానీ అక్టోబరు నాటికి దీన్ని 9పేజీలకు కుదించారు. ఇప్పుడు మళ్లీ 34పేజీలకు మారింది. ఈ ప్రక్రియ అంతా ప్రతి ఒక్కరినీ తీవ్ర అసహనానికి గురి చేసింది. ఈ ముసాయిదాలో ప్రతి ఒక్కరూ కోరుకునే అంశాలు చేర్చబడ్డాయి. అయితే ఇప్పటికే మూడు రోజులు గడిచినా ఇప్పటివరకు సాధించిన పురోగతి అంటూ ఏమీ లేకపోవడంపై ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ ఆ ముసాయిదాను మరింతనిర్వహణాయోగ్యంగా మార్చేలా కుదించాల్సిందిగా అన్ని గ్రూపులు కోరుతున్నాయి. అంశాల వారీగా ముసాయిదా ప్రతిని రూపొందించాల్సిందిగా జి77 ప్లస్ చైనా గ్రూపు సదస్సును నిర్వహిస్తున్న నేతలను అభ్యర్ధించింది. అంతేకానీ కొత్త ఆలోచనలు, అంశాలేవీ దానికి కలపవద్దని సూచించింది. అక్టోబరులో సిద్ధం చేసిన ముసాయిదా పత్రంలో వాతావరణ నిధి లక్ష్యాన్ని పెట్టుకునేందుకు మూడు మార్గాలను ప్రతిపాదించారు. కానీ ఇప్పుడు కొత్త ముసాయిదాలో 13 సబ్ ఆప్షన్లు వున్నాయి. నిర్దిష్టంగా డాలర్లలో ఒక మొత్తాన్ని ఏర్పాటు చేస్తే, దాని సాయంతో ప్రభుత్వాల నుండి, ప్రైవేటు సంస్థల నుండి విరాళాలు సమీకరించాలన్నది ఒక మార్గంగా వుంది. దేశీయ, ప్రైవేటు రంగాల ద్వారా విస్తృత స్థాయిలో పెట్టుబడుల లక్ష్యాలతో నిధిని మిళితం చేయడం రెండో మార్గంగా వుంది. శిలాజ ఇంధనాలకు లేదా కాలుష్య ఉద్గారాల ప్రాజెక్టులకు తోడ్పాటునందించేందుకు ఈ వాతావరణ నిధులను దేశాలు ఉపయోగించరాదని కొత్త ముసాయిదా సూచిస్తోంది. లాటిన్ అమెరికా, కరేబియా దేశాల క్లైమేట్ ఫైనాన్స్ గ్రూపు వ్యవస్థాపకుడు శాండ్రా గుజ్మన్ లూపా మాట్లాడుతూ, ఈ ముసాయిదాను సరళీకరించడానికి ఇంకా జరగాల్సిన కసరత్తు చాలా వుంద న్నారు. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వాములు చేస్తున్నట్లుగా హామీ కల్పించాల్సి వుందని, అప్పుడే అర్ధవంతమైన చర్చలు జరుగుతాయని అన్నారు. పలు దేశాలు పూర్తి పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను కలిగివున్నాయి. వీటన్నింటినీ ఏదో ఒక పాయింట్ వద్ద మిళితమయ్యేలా చూడడం రాబోయే రోజుల్లో కీలకమైన కసరత్తుగా వుండనుంది. అదే జరుగుతుందని మనం ఆశించాలని శాండ్రా వ్యాఖ్యానించారు. మరో మూడు రోజుల్లో ఈ సదస్సు ముగియనున్న నేపథ్యంలో అందరిలోనూ ఫలితాలపై ఒకరకమైన ఆందోళన నెలకొంది.

## గిరిజన వారసత్వాన్ని పరిరక్షించేందుకు ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉంది



**న్యూఢిల్లీ,:** గిరిజన వారసత్వాన్ని పరిరక్షించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోడీ అన్నారు. బీహార్‌లో జరిగిన సభలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని తెలిపారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ ప్రభుత్వం అదృష్టంగా భావిస్తోందని చెప్పారు. ముర్ము పేరు ప్రకటించగానే ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేశారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. గిరిజన కళ మరియు సంస్కృతికి అంకితమైన అనేక మందిని పద్మ అవార్డులతో సత్కరించినట్లు చెప్పారు. రాంచీలోని బిర్సా ముండా, శ్రీనగర్, సిక్కింలో రెండు గిరిజన పరిశోధనా కేంద్రాలను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. లేహ్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా రిగ్పా, అరుణాచల్‌లో నార్త్ ఈస్టర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, ఫోక్ మెడిసిన్ రీసెర్చ్‌లను ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని మోడీ తెలిపారు.

## నా దగ్గర డబ్బులు లేవు కానీ.. నూతన ఆలోచనలు ఉన్నాయి: సీఎం



**అమరావతి,:** తన దగ్గర డబ్బులు లేవని, కానీ నూతనమైన ఆలోచనలు మాత్రం ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 6 బెస్ట్ పాలసీలు తీసుకొచ్చాం అని, ఆదాయం స్పీడ్‌గా వస్తుందన్నారు. 1వ తేదీనే 64 లక్షల 50 వేల మందికి పింఛన్, జీతాలు ఇస్తున్నాం అని.. ధనిక రాష్ట్రాలు కూడా ఇంత పింఛన్ ఇవ్వడం లేదన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోము అని హెచ్చరించారు. రాష్ట్ర ఆస్తులు కాపాడతాం అని, అమ్మాయిలకు రక్షణ కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. బడ్జెట్‌పై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించారు. 'రాష్ట్ర ఆదాయం 13.5 శాతం పెరిగితే 76 వేల కోట్లు వొచ్చేది. తెలంగాణతో ఆంధ్రప్రదేశ్ జీడీపీ అంచనా వేసుకునే వాళ్లం. 2014 నుండి 2019 వరకు 13 వేల కోట్లు తెలంగాణ కంటే జీఎస్టీ ఎక్కువగా ఉంది. 2023 నాటికి తెలంగాణకి 60 వేల కోట్లు ఎక్కువ వొచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఒక్కరిపై లక్ష 35వేల రూపాయలు అప్పు ఉంది. గత పాలకులు అభివృద్ధి చేయకుండా.. బటన్ మాత్రమే నొక్కారు. బటన్ నొక్కితే ఏమైనా వొచ్చిందా?. ప్రవేట్ సంస్థలు రాలేదు.. అనేక ప్రవేట్ కంపెనీలు రాష్ట్రం వదలి వెళ్లిపోయాయి. పెట్టుబడిదారులు ఏపీపై నమ్మకం కోల్పోయారు. 25వేల కేసులు ప్రభుత్వంపై వేశారు. అధికారులు కోర్టులో చేతులు కట్టుకుని నిలబడ్డారు. సంపద లేదు.. ఆదాయం పెరగలేదు. ఆదాయం తగ్గడంతో ఆస్తులు తాకట్టు పెట్టారు. అప్పులు, వడ్డీ, జీతాలు.. ఇలా రాష్ట్రంలో అగాధంలోకి వెళ్ళిపోతుంది' అని అన్నారు. '7 శ్వేత పత్రాలు విడుదల చేశాం. ప్రజలలో కూటమి ప్రభుత్వంపై అంచనాలు బాగా పెరిగాయి. రాష్ట్రం వెంటిలేటర్పై ఉంది. ఆస్తులు అమ్మాలి అన్నా.. లేకుండా చేశారు. రోజులు, గంటలు, నిమిషాలు లెక్కపెట్టుకొంటున్నాం. నా దగ్గర డబ్బులు లేవు కానీ.. నూతనమైన ఆలోచన ఉంది. 6 బెస్ట్ పాలసీలు తీసుకొచ్చాం. ఆదాయం స్పీడ్‌గా వస్తుంది. 1వ తేదీనే 64 లక్షల 50 వేల మందికి పింఛన్ ఇస్తున్నాం. జీతాలు కూడా ఇస్తున్నాం. ధనిక రాష్ట్రాలు కూడా ఇంత పింఛన్ ఇవ్వడం లేదు. 200 పైన అన్న క్యాంటీన్లు పెట్టాం. పేదవాడికి అన్నం పెట్టేదానికి ఎక్కడ అంతరాయం ఉండదు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే చూస్తూ ఉరుకోము. ఆస్తులు కాపాడతాం, అమ్మాయిలకు రక్షణ కల్పిస్తాం. రాబోయే రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం చేసినా గోదావరి నుండి పెన్నా వరకు నీరు అందిస్తాం. సూపర్ 6లో దీపం 2 ఇచ్చాం. లక్షల కోట్ల రూపాయలకు శ్రీకారం చుడుతున్నాం. మన మీద నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయి. మరలా వైసీపీ అధికారంలోకి రాదు. చెత్తపై పన్ను తొలగించాం. వైసీపీ గుంతలు చేసి పోతే.. పూడ్చే పని మేము చేస్తున్నాం. 55 వేల కోట్లు నేషనల్ హైవేకి కేటాయిస్తున్నాం. 10 శాతం మద్యం షాపులను గీత కార్మికులకు కేటాయించిన ప్రభుత్వం మాదే' అని సీఎం చెప్పుకొచ్చారు.

## బిర్సాముండాకు నివాళులర్పించిన మోడీ

పాట్నా : బ్రిటీష్ వలసవాదంపై తిరుగుబాటు చేసిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బీహార్‌లో జమూయిలో 'జన్‌జాతీయ గౌరవ్ దివాస్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ బిర్సాముండా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బిర్సా ముండా గౌరవార్థం స్మారక నాణెంను, పోస్టల్ స్టాంప్‌ను మోడీ ఆవిష్కరించనున్నారు. జన్‌జాతీయ గౌరవ్ దివాస్ వేడుకకు హాజరైన మోడీకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా నృత్య ప్రదర్శనకారులతో కలిసి ప్రధాని నృత్యం చేశారు. గిరిజనుల సాంప్రదాయ వేడుకల్లో భాగమైన ఢోల్‌ను కూడా వాయించారు. కాగా, సుమారు 6,640 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు గిరిజన వర్గాల అభివృద్ధికి, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు తోడ్పడనున్నాయని ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమాలతోపాటు జన్‌జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ నిర్మించిన 11 వేల గృహ ప్రవేశాల కార్యక్రమంలో కూడా మోడీ పాల్గొనున్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి....



**రామగుండం/నవంబర్ 16(జనం రిపోర్టర్):** మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా మహారాష్ట్ర రక్తసంబంధీకుల పోరు..




మహారాష్ట్ర ఎన్నికల్లో కుటుంబ సభ్యులు పరస్పరం ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా నిలిచారు. క్రమంగా శత్రువర్గాలుగా మారారు. వావి వరసలు, రక్తసంబంధాలు, గౌరవ మర్యాదలు రాజకీయాల్లో బలాదూర్. కుటుంబ సభ్యులు, అత్యంత సమీప బంధువులు ఒకరిపై ఒకరు పోటీపడుతూ కత్తులు దూస్తు న్నారు. దూషణలు చేసుకుంటున్నారు. అనేక స్థానాల్లో తండ్రీ-కూతురు, భార్యా-భర్త, బాబాయ్-అబ్బాయ్ పరస్పరం వైరి వర్గాలుగా ఎన్నికల రణరంగంలో పరస్పరం ఛాలెంజులు విసు రుతూ బరిలో నిలిచారు. మరికొన్ని చోట్ల వీరు వేర్వేరు పార్టీల నుంచి వేర్వేరు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. మొత్తంగా మహారా ష్ట్ర ఎన్నికల్లో రక్తసంబంధికుల పోరు రసవత్తరంగా సాగనుంది.

### బారామతిలో పవార్ పాలిటిక్స్..

ఎన్సీపీ అధినేత, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి బారామతిలో పోటీ చేస్తుండగా, ఆయనపై తన సోదరుడి కుమారుడు యుగేంద్ర పవార్ ఎన్సీపీ (శరద్ పవార్) తరపున తొలిసారిగా బరిలో నిలిచారు. ఇప్పటికే అజిత్ పవార్ బారామతిలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. బారామతిలో ఒకే కుటుంబానికి చెందిన అభ్యర్థులు ఇలా ముఖాముఖీ తలపడటం ఇది రెండోసారి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సైతం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలేపై- అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేసి ఓటమి చెందారు. ఇక పొరుగునే ఉన్న కర్జత్-జంఖేడ్‌లో అజిత్ పవార్ మరో మేనల్లుడు రోహిత్ పవార్ ఎన్సీపీ (ఎస్పీ) నుంచి బీజేపీకి చెందిన రామ్ షిండేను ఢీకొంటున్నారు.

### ఠాక్రేల మధ్య పోరు..

ముంబైలో ఠాక్రే కజిన్‌లు వేర్వేరు సీట్లలో పోటీ చేస్తున్నారు. శివసేన (యూబీటీ) సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే వర్లీ నుంచి తిరిగి పోటీ చేస్తున్నారు. ఆయన తల్లి తరపు బంధువు వరుణ్ సర్దేశాయి బాంద్రాలో రంగంలో ఉన్నారు. అలాగే ఆదిత్య కజిన్ అమిత్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే ముంబైలోని మహిమ్ నుంచి పోటీ చేస్తున్నారు. కాగా గడ్చిరోలి జిల్లాలో అహేరి నియోజకవర్గంలో తండ్రిపై కుమార్తె పోటీ చేస్తోంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్) తరపున తండ్రి బాబా ఆత్రమ్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(శరద్ పవార్) తరపున కుమార్తె భాగ్యశ్రీ ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా నిలిచారు. మరోవైపు ఛత్రపతి శంభాజీనగర్‌లోని కన్నడ్ నియోజకవర్గంలో హర్షవర్ధన్ జాదవ్ తన మాజీ భార్య, మాజీ కేంద్రమంత్రి రావ్ సాహెబ్ దాన్వే కుమార్తె, శివసేన అభ్యర్థిని సంజనా జాదవ్ పోటీలో ఉన్నారు. అలాగే సంజనా జాదవ్ సోదరుడు సంతోష్ దాన్వే జాల్నాలోని భూకర్దన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి ధీరజ్ దేశముఖ్ కుమారులు అమిత్ దేశముఖ్, ధీరజ్ దేశ్ముఖ్ కాంగ్రెస్ అభ్యర్థులుగా లాతూర్, లాతూర్ రూరల్లో ఉన్నారు. అలాగే మరో మాజీ సీఎం, బీజేపీ ఎంపీ నారాయణ రాణే కుమారులు నితీష్ రాణే, నీలేష్ రాణేలు కుడల్, కన్కవలీలా నుంచి శివసేన, బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థులుగా ఎన్నికల రణరంగ క్షేత్రంలో వైరి వర్గాలుగా నిలిచారు.

### బీజేపీలోనూ దాయాదుల పోరే..

మాజీ మంత్రి గణేష్ నాయక్ అయిరోలిలో బీజేపీ నుంచి, ఆయన కుమారుడు సందీప్ సింగ్ బేలాపూర్‌లో ఎన్సీపీ (ఎస్పీ) నుంచి పోటీ చేస్తున్నారు. మాజీ మంత్రి విజయ్ కుమా ర్ గేవిట్ నందూర్ బర్‌లో బీజేపీ తరపున, ఆయన కుమార్తె, మాజీ ఎంపీ హీనా గేవిట్ స్వతంత్ర అభ్యర్థిగా అక్కల్కువలో బరిలో నిలిచారు. ఎన్సీపీ మంత్రి చగ్గన్ భుజ్బల్ యెవలాలో పార్టీ తరపున, అతని మేనల్లుడు, మాజీ ఎంపీ సమీర్ భుజ్బాల్ నంద గావ్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఎన్సీపీ స్టేట్ చీఫ్ జయంత్ పాటిల్ ఇస్లాంపూర్, ఆయన మేనల్లుడు ప్రజాక్తో తాన్పురే రాహురి నుంచి పార్టీ టికెట్లతో పోటీ పడుతున్నారు. బీజేపీ ముంబై అధ్యక్షుడు ఆశిష్ షెలార్ బాంద్రా నుంచి అతని సోదరుడు వినోద్ షెలార్ మలాడ్ వెస్ట్ నుంచి, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో బీజేపీ నుంచి సంతుక్ రావు హంబార్డే పోటీలో ఉండగా, ఆయన సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే మోహన్‌రావు హంబార్డే కాంగ్రెస్ నుంచి నాందేడ్ సౌత్ అసెంబ్లీ స్థానంలో రంగంలో ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ వసంత్రారావు చవాన్ మరణంతో నాందేడ్ లోక్‌సభ ఉపఎన్నిక ఈ నెల 20న జరుగుతుంది. గత ఎన్నికల్లోనూ ఈ బంధువర్గాలు పరస్పరం కలహించుకొని కుటుంబ బాంధవ్యాలు, రక్తసంబంధాలు మరచి ఎన్నికల పోరులో, బహిరంగ సభల్లో ఒకరి ఇంటి గుట్టు ఒకరు బయట పడేసుకున్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే తంతు..

ఇప్పుడు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఆస్తులలో వాటాల కోసం అన్న జగన్, చెల్లి షర్మిలా ఇంటి గుట్టు పత్రికలకూ, ఎలక్ట్రానిక్ మీడియాకు అందిస్తున్నారు. అన్నా, చెల్లి మధ్య ఉండాల్సిన ప్రేమ, అనురాగం అంతరించింది. డబ్బు కోసం ఎక్కడెక్కడ వారి కుటుంబానికి ఎన్నెన్ని రకాల ఆస్తులు ఉన్నాయో వారంతట వారే బయట పెట్టుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కన్నతల్లి విజయమ్మ తగువులు తీర్చలేక కుటుంబ పరువు బజారున పడేస్తున్నారు. హీన రాజకీయాల కోసం, తుచ్ఛమైన పదవుల కోసం ఒకరిపై ఒకరు రక్తసంబంధం మరచి ఇంటి పరువు బజారులో పెడుతున్నారు. కుటుంబ ఉమ్మడి పరువు గంగలో కలుస్తుంది.

# ఈ సవరణ బిల్లు.. వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగపరచడానికేనా




2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీ వర్గాలలో అభద్రతా భావం పెరిగింది. ఆ సర్కార్ వచ్చినప్పటి నుంచి భారతదేశంలోని అతిపెద్ద మైనారిటీ సమూహమైన ముస్లింలకు సంబంధించిన అనేక అంశాల పట్ల దూకుడుగా ప్రవర్తించడం మొదలెట్టింది. ముస్లింల చట్టాల సవరణ, కొత్త చట్టాల పేరుతో భయాందోళనలకు గురి చేసే పరిస్థితులు ఆ సమాజాన్ని తీవ్ర ఆందోళనకు కలవరానికి గురి చేస్తున్నాయి. ఇప్పటికే యావత్ ముస్లిం సమాజాన్ని ఇబ్బంది పెట్టే సీఏఏ లాంటి చట్టాలు చేసింది. ఇప్పుడు ముస్లింల ఆచార వ్యవహారాలు, సంస్కృతిపై దాడి సైతం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి పౌరస్మృతిని బీజేపీ తెర మీదకు తీసుకువచ్చింది. రెండో విడత అసెంబ్లీ ఎన్ని కలు జరగనున్న జార?ండ్‌లో ప్రచారం సందర్భంగా ఉమ్మడి పౌరస్మృతి అమలు చేసి తీరుతామని ఇప్ప టికే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రకటించారు.

### అవి ఒక్కరి ఆస్తులు కావు..

ఉమ్మడి పౌరస్మృతి అనేది చాలా సున్నితమైన అంశం. దీనిపై ఏమాత్రం తొందరపాటు పనికిరాదు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో ముందుగా సంప్రదింపులు జరపాలి. ఏకాభిప్రాయం వచ్చాకే యూనిఫామ్ సివిల్ కోడ్‌పై నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న తరు ణంలో ఇంత హడావిడిగా ఉమ్మడి పౌరస్మృతిపై బీజేపీ అగ్రనేతలు ప్రకటన చేయాల్సిన అవసరం ఏమిటో..? ఇవన్నీ చాలవన్నట్టు ఇటీవల వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ సర్కార్ కన్నేసింది. వక్ఫ్ ఆస్తులను నెగటివ్ షేడ్‌లో చూపించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేయాల్సిందంతా చేసింది. వాస్తవానికి వక్ఫ్ ఆస్తులు అంటే ఏ ఒక్కరి వ్యక్తిగత ఆస్తులు కావు. యావత్ ముస్లిం సమాజానికి సంబంధించిన ఆస్తులు. ఈ ఆస్తులను సంరక్షించడానికి ఓ చట్టం ఉంది. అదే వక్ఫ్ చట్టం.

### కనీస సమాచారం లేకుండానే

మనదేశంలో కొన్ని దశాబ్దాల నుంచి ఈ చట్టం అమలులో ఉంది. ముస్లిం సమాజం మేలు కోసం గతంలో ముస్లిం చక్రవర్తులు, నవాబులు దానం ఇచ్చిన భూములు అవి. ఈ భూములపై వచ్చే ఆదాయాన్ని దర్గాల నిర్వహణతో సహా ముస్లింల ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగించాల్సి ఉంటుం ది. వ్యక్తిగతంగా ఏ ముస్లిం ప్రముఖుడికో ధారాదా త్తం చేసే అవకాశాలు వక్ఫ్ చట్టంలో ఏ మాత్రం ఉండవు. నూటికి నూరు శాతం ముస్లిం సమూహ ప్రయోజనాలే లక్ష్యంగా ఉంటాయి. ఇంతటి పటిష్టమైన వక్ఫ్ చట్టంలో ఇటీవల కీలక మార్పులు తీసుకువచ్చే దిశగా ఓ సవరణ బిల్లును వక్ఫ్ చట్టం సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా లోక్‌సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. ఇంతటి కీలకమైన సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు సభ్యులకు ముందస్తు సమా చారం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదా? ఈ బాధ్యతను కూడా పట్టించుకోలేదు కేంద్ర ప్రభుత్వం.

### ఇనాం భూములను లాక్కోవడానికేనా?

ముస్లిం సమాజానికి చెందిన ఆర్థిక మూలాలను దెబ్బతీసే కుట్ర ఈ సవరణ బిల్లులో దాగి ఉంది. ఈ చట్టం సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే పర్యవసానాలు దారుణంగా ఉంటాయి. అందుకే వక్ఫ్ చట్టం సవరణ బిల్లును రాజ్యాంగంపై దాడిగానే భావించాలి. నిధులు లేక ముస్లిం ధార్మిక సంస్థలు తమ రోజువారీ కార్యక్రమాలు కూడా నిర్వహించుకోలేకపోతాయి. దేశంలోని దర్గాలతో పాటు ముఖ్యమైన జాన్ పహాడ్, అజ్మీర్ వంటి పేరొందిన దర్గాలు కూడా బిచ్చమెత్తుకునే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. ఒకవైపు హిందుత్వ అజెండాతో ముస్లింలపై రాజకీయంగా దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరోవైపు దర్గాల నిర్వహణకు ఉపయోగపడే ఇనాం భూములను లాక్కోవడానికి పకడ్బందీ వ్యూహం వేసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.


### వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులా?

వక్ఫ్ బోర్డు అనేది మౌలికంగా ముస్లింలకు సంబంధించిన అంశం. అయితే ఈ వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను సభ్యులుగా చేర్చేలా తాజా చట్టంలో నిబంధనలు రూపొందించారు. ముస్లింల ధార్మిక సంస్థల పర్యవేక్షణను చూడాల్సిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటు కల్పించడం ఏ విధంగా సమంజసమో బీజేపీ నాయకత్వం, కేంద్రం వివరించాలి. అన్యమతస్తుల ఆస్తులకు సంబంధించిన విషయాల్లో హైందవులను భాగస్వామ్యులను చేయడం అంటే వారి హక్కులను కాలరాయడమే అంటున్నారు సామాజికవేత్తలు. వక్ఫ్ సవరణ బిల్లు, 2024లోని నోట్ 1, క్లాజ్ 9,11 ప్రకారం ప్రతి వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతర సభ్యులను తప్పనిసరిగా చేర్చాలని వాదించడం మత స్వేచ్ఛ హక్కును తీవ్రంగా ఉల్లంఘించడం కాదా? 1995 వక్ఫ్ చట్టం భారతదేశంలో వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. వక్ఫ్ ఆస్తి హోదాపై వివాదం తలెత్తిన సందర్భంలో, 1995 చట్టంలోని సెక్షన్ 7(1) ట్రిబ్యునల్ తీర్పు అంతి మంగా ఉంటుందని తెలిపింది. కానీ ఇప్పుడు ఈ చట్టానికి సవరణలు తెచ్చి పూర్తిగా ముస్లిం సమాజం మత స్వేచ్ఛ హక్కు హరించివేస్తుందని అందులో భాగంగానే ఎన్డీయే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి తలపెడుతోందని భావించవచ్చా?

### 1954లో ముసల్మాన్ వక్ఫ్ చట్టం

వలసరాజ్యాల యుగంలో, బ్రిటీష్ వారు హిందూ-ముస్లిం ఉపకార వేతనాల కోసం మొదట్లో హ్యాండ్-ఆఫ్ విధానాన్ని అవలంబించారు. వక్ఫ్ హోదా వలస రాజ్యాల కాలం నుంచి స్వతంత్ర భారతదేశానికి మారింది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం 1932లోని ముసల్మాన్ వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ బోర్డుల సాధికారత లక్ష్యంతో 1954లో వక్ఫ్ చట్టాన్ని ప్రవేశపెట్టింది అప్పటి కేంద్ర ప్రభుత్వం. ఆ తర్వాత 1995 అలాగే 2013లో వక్ఫ్ చట్టాన్ని సవరించారు. అయితే, వక్ఫ్ విషయంలో, ఆ ఆస్తుల నుంచి ఎవరు ప్రయోజనం పొందారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇది పేద ముస్లిం సమాజాల అవసరాలను సమగ్రంగా నెరవేరుస్తుందా? ఇది ముస్లిం సమాజంలోని అణగారిన యువకులకు నాణ్యమైన విద్యను అందజేస్తుందా? ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు సరైన ఆరోగ్య సంరక్షణ, మసీదులు శ్మశాన వాటికలను సులభతరం చేస్తుందా? లాంటి ఎన్నో ప్రశ్నలు తెరమీదకు వచ్చాయి. అయితే వాస్తవానికి వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి, మసీదులు, మదర్సాలు, విద్యాసంస్థలు, శ్మశాన వాటికలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల స్థాపనకు దోహదపడ్డాయి. ఇది ఎవరూ కాదనలేని సత్యం. ఇలా ముస్లింల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన ఆస్తులను దుర్వినియోగపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సవరణ చట్టం తీసుకొస్తున్నప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోరుకునే శక్తులన్నీ ఏకం కావాల్సి ఉంది. భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

# బుల్డోజర్ బాటలో ట్రంప్!



కాపురం చేసే కళ కాలు తొక్కినపుడే తెలుస్తుందన్న సామెత తెలిసిందే. అదే జరిగింది. డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైతే అతగాడి ఫాసిస్టు అజెండాను అమలు చేస్తాడని భయపడిందంతా గద్దెనెక్కక ముందే వాస్తవ రూపం దాలుస్తోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ విజయం సంపూర్ణమైంది. ఇప్పటికే అధ్యక్ష స్థానం, సెనెట్ను వశం చేసుకున్న ఆ పార్టీ పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్లో కూడా మెజారిటీ సాధించింది. ఇది రాస్తున్న సమయానికి ఇంకా తొమ్మిది సీట్ల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉండగా 435కు గాను రిపబ్లికన్లకు సభలో కావాల్సిన మెజారిటీ 218 స్థానాల్లో విజయం లేదా ముందంజలో ఉన్నట్లు వార్తా సంస్థలు వెల్లడించాయి. పోస్టు ద్వారా వచ్చే ఓట్లకు ఎన్నికలు ముగిసిన తరువాత వారం రోజుల గడువు ఉండటంతో మెల్లగా వస్తున్న వాటి లెక్కింపు కొనసాగుతోంది. గురువారం నాటికి మొత్తం పోలైన వాటిలో 97శాతం లెక్కింపు జరిగింది. ఇప్పటికే మెజారిటీలను బట్టి ఆ ఓట్లు ఎటు పడినా ఫలితాలు మారే అవకాశం లేదన్న అంచనాతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చేది దాదాపుగా తేలినట్లే. మరో రెండేండ్లకు జరిగే మధ్యంతర ఎన్నికల్లో వచ్చే సీట్లను బట్టి పార్లమెంటులో మెజారిటీలు మారవచ్చు, కొనసాగ వచ్చు. అప్పటి వరకు డోనాల్డ్ ట్రంప్ తన బుల్డోజర్ అజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అయితే ఉభయ సభల్లో మెజారిటీలు తక్కువగా ఉన్నందున కొన్ని సందర్భాలలో అధ్యక్షుడి నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపక్ష డెమోక్రాట్లను ఆశ్రయించాల్సి ఉంటుంది. జో బైడెన్కు కాంగ్రెస్లో మెజారిటీ లేకున్నా 2022 నుంచి రిపబ్లికన్ల మద్దతుతో ముందుకు సాగిన తీరును చూస్తే ట్రంప్ కూడా అదే బాటలో నడుస్తాడు. ఇంకా అధికారాన్ని లాంఛన ప్రాయంగా స్వీకరించక ముందే ట్రంప్ తన యంత్రాంగాన్ని ఎంచుకోవటం ప్రారంభించాడు. ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ ఒక సలహాదారు. అతగాడి దగ్గర నుంచి పచ్చిమితవాదుల వరకు ఎన్నికలలో తన కోసం పనిచేసిన వారిని లేదా తెర వెనుక ఉండి సహకరిం చిన వారి ప్రతినిధులను, తన అజెండాను నిర్ధాక్షిణ్యంగా సమర్ధించే, ముందుకు తీసుకుపోయేవారిని, తన కనుసన్నలలో తీర్పులను ఇచ్చే న్యాయమూర్తులను ఎంచుకున్నాడు. డెమోక్రటిక్ పార్టీ నుంచి ఫిరాయించిన తులసీ గబ్బార్డ్ను నేషనల్ ఇంటిలిజెన్స్ డైరెక్టర్గా నియమించాడు. కొందరు పార్లమెంటు సభ్యులను కూడా ఎంచుకున్నందున కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఆ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. అధికారానికి వచ్చిన వందరోజుల్లో ఏమి చేయనుందీ ట్రంప్ ముందుగానే సూచనప్రాయంగా వెల్లడించాడు. ముస్లింల మీద నిషేధం, అక్రమంగా ప్రవేశించిన లక్షలాది మంది విదేశీయులను సామూహికంగా బయటకు పంపటం, తన ఆదేశాల మేరకు 2021 జనవరి ఆరున అమెరికా అధికార కేంద్రం కాపిటోల్పై దాడిచేసిన వారిమీద ఉన్న కేసుల ఎత్తివేతకు క్షమాభిక్ష ప్రకటన, బైడెన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యావరణ విధానాల రద్దు వంటివి వాటిలో ఉన్నాయి. అధికార యంత్రాంగ నియామకాల తీరుతెన్నులను చూసిన తరువాత అతగాడి ఫాసిస్టు అజెండాను అమలు జరపటం ఖాయమనే భయాందోళనలు ప్రారంభమయ్యాయి. ఆయుధ పరిశ్రమల ప్రయోజనాల కోసం పనిచేసే ఫాక్స్న్యూస్ జర్నలిస్టు పీట్ హెగ్సేత్ను రక్షణశాఖ మంత్రిగా నియమించిన తీరు ఆ శాఖ యంత్రాంగాన్నే నివ్వెరపరిచినట్లు వార్తలు. దాడులలో మహిళలను నియమించకూడదని, యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని క్షమించివేయటం వంటి పచ్చి మితవాద వైఖరులను పీట్ కలిగి ఉన్నాడు. తన టీవీ కార్యక్రమాలలో ట్రంప్ను అడ్డగోలుగా సమర్ధించాడు. పాలస్తీనానా, వెస్ట్ బాంకా అదెక్కడుంది అంటూ గుడ్డిగా వ్యతిరేకించిన 'తీవ్రవాది' అర్కాన్సాస్ మాజీ గవర్నర్ మైక్ హక్బీని ఇజ్రాయిల్లో అమెరికా రాయబారిగా ఎంపిక చేయటాన్ని బట్టి రానున్న రోజుల్లో పశ్చిమాసియాలో చిచ్చు కొనసాగించేందుకే ట్రంప్ నిర్ణయించుకున్నట్లు తేటతెల్లమైంది. అందుకే ఇజ్రాయిల్ నాయకత్వం ట్రంప్ విజయోత్సవాలు జరుపుకుంటోంది. పాలస్తీనా నిర్వాసితులకు సాయం చేసే ఐరాస సహాయ సంస్థకు నిధులివ్వకూడదని వాదించే మహిళ ఎల్సీ స్టెఫానిక్ను ఐరాస రాయబారిగా ఎంచుకున్నాడు. ట్రంపే ఒక పిచ్చివాడు అనుకుంటే అలాంటి వాడి కొలువులో చేరినవారు ఎలాంటి ఉన్మాదచర్యలకు పాల్పడతారో తెలియదు. అమెరికా ఎన్నికలు అక్కడి కార్మికవర్గాన్ని,యావత్ ప్రపంచాన్నే ముప్పు ముంగిటకు చేర్చాయంటే అతిశయోక్తి కాదు.

## ప్రధాని మోడీకి డొమినికా అత్యున్నత జాతీయ పురస్కారం



రోజెవు : తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీకి అందజేయనున్నట్లు కామన్వెల్త్ ఆఫ్ డొమినికా ప్రకటించింది. కోవిడ్ ప్రబలిన సమయంలో డొమినికాకు భారత్ అందించిన సాయానికి గుర్తుగా అలాగే రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు మోడీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్ తెలిపింది. ఫిబ్రవరిలో 70వేల డోసుల అస్ట్రాజెనికా వ్యాక్సిన్‌ను భారత్ అందచేసిందని ఆ ప్రకటనలో పేర్కొంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమాచార సాంకేతిక పరిజ్ఞానం వంటి రంగాల్లో డొమినికా రిపబ్లిక్‌కు భారత్ అందిస్తున్న తోడ్పాటును ప్రశంసించారు. భారత్, కారికామ్ సభ్య దేశాల మధ్య సహకారానికి గల కొత్త అవకాశాలను చర్చించేందుకు నవంబరులో జరిగే సదస్సులో డొమనికా అధ్యక్షుడు సిల్వనే బర్టన్, ప్రధాని రూజ్‌వెల్ట్ స్కిరిట్‌లు పాల్గొంటారు. కామన్వెల్త్ ఆఫ్ డొమినికా అభివృద్ధికి విశిష్ట సేవలందించిన వ్యక్తులకు సాధారణంగా ఈ అవార్డులు అందచేస్తూంటారు. గతంలో క్యూబా నేత ఫిడెల్ కాస్ట్రోకు కూడా ఈ పురస్కారాన్ని అందచేశారు.

## ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ..

### సమాధానం చెప్పలేక ఊగిపోయిన మంత్రి సత్యకుమార్





అమరావతి: ఏపీ అసెంబ్లీలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వర్సెస్ మంత్రులు అన్నట్టుగా చర్చ నడుస్తో?ంది. వైఎస్సార్‌సీపీ నేతలు అడుగుతున్న ప్రశ్నలకు కూటమి నేతల వద్ద సమాధానం లేకపోవడంతో సభను తప్పుదోవ పట్టించే విధంగా మంత్రులు ఆవేశంతో ఊగిపోతున్నారు. తాజాగా మంత్రి సత్య కుమార్ సమాధానం చెప్పకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలపై జవాబు ఇవ్వాల్సిన బాధ్యత మంత్రులపై ఉంటుంది. కానీ, ఏపీ శాసన మండలిలో? మాత్రం మంత్రులు దీనికి విరుద్ధంగా ప్రవరిస్తున్నారు. సమావేశాల సందర్భంగా నేడు మండలిలో మెడికల్ కాలేజీల నిర్మాణాలపై చర్చ జరిగింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రభుత్వమే పూర్తి చేస్తారా? లేదా?. సీట్ల భర్తీ కోసం ఏ ఫార్ములాని అనుసరిస్తున్నారు. గుజరాత్ ఫార్ములాని అమలు చేస్తున్నారా?. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఉన్న సీట్లను నీట్ కౌన్సెలింగ్ ద్వారా చేయాలన్నారు. ఎమ్మెల్సీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన మంత్రి సత్య కుమార్ ఆవేశంతో ఊగిపోయారు. సమాధానం చెప్పకుండా.. డైవర్ట్ చేసే విధంగా కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ..'సభ్యులు అడిగిన ప్రశ్నకి మంత్రి సమాధానం చెప్పాలి. మెడికల్ కాలేజీలకు నాబార్డు నుండి లోన్ తెచ్చాం. 50శాతం కేంద్రం గ్రాంట్ ఇచ్చిందని చెప్పడం సమంజసం కాదు. పులివెందుల మెడికల్ కాలేజీ నిర్మాణం జరిగితే విమర్శించడం ఏంటి?. అందరిని రెచ్చగొట్టేలా మంత్రి మాట్లాడటం కరెక్ట్ కాదు. మంత్రి సత్య కుమార్ సభని తప్పుదోవ పట్టించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసినందుకు నిరసన తెలుపుతున్నాం. మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు నిరసనగా వాకౌట్ చేస్తున్నాం' అని తెలిపారు.

## పవన్ నిర్ణయానికి పాజిటివ్ రెస్పాన్స్



అమరావతి: టాలీవుడ్ పవర్ స్టార్, రాజకీయ నాయకుడు మరియు ఏపీకి ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ రీసెంట్‌గా హరిహర వీరమల్లు సినిమా షూటింగ్‌లో పాల్గొని తిరిగి తన రాజకీయ కార్యాలయ పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే, పవన్ కళ్యాణ్ ఇటీవల ఇచ్చిన ఓ ప్రకటన ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు వస్తోంది. అంతేకాకుండా, ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు విశేషమైన పాజిటివ్ రెస్పాన్స్ కూడా వస్తుంది.సమీపంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పవన్ కళ్యాణ్ ఓ కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియా బాగా పెరిగిపోయిన ఈ రోజుల్లో, అందరూ అనుకున్నట్లు ప్రవర్తించడం, బూతులు, ట్రోల్స్, మార్ఫింగ్ వంటి వాటితో పోస్ట్‌లు మరియు కామెంట్స్ చేసే పరిస్థితి ఎదురవుతోంది. ఇందులో ముఖ్యంగా ఆడ మగ అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ క్రియలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ 'సోషల్ మీడియా అబ్యూజ్ ప్రొటెక్షన్' అనే చట్టం తీసుకొచ్చేందుకు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై నేటి రోజున మిశ్రమంగా ప్రతి ఒక్కరూ సమ్మతిస్తున్నట్లు కనిపిస్తోంది. రాజకీయ వర్గాలు, సినీ ప్రముఖులు, సాంకేతిక రంగం నుండి కూడా ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు తెలుస్తోంది. వారు భావిస్తున్నారు, ఈ చట్టం రాబోతే సోషల్ మీడియాలో జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలు, దారుణమైన మార్ఫింగ్ లాంటివి అరికట్టబడతాయని. అందరూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఈ చట్టం త్వరగా అమలు చేయాలని కోరుకుంటున్నారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, సోషల్ మీడియా వేదికలపై మనుషులపై జరిగే వేధింపులు, అనుచిత అటిట్యూడ్స్ తగ్గిపోయే అవకాశముంది. పైగా, ఇది ఒక మంచిగా మారే మార్గాన్ని తీసుకుంటుందని చాలామంది విశ్వసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చేసిన ఈ చర్య పట్ల సామాన్య ప్రజల నుంచి, సోషల్ మీడియా వర్గాల నుంచి మంచి స్పందన వస్తుండటం, ఈ చట్టం త్వరలోగా అమలులోకి రాబోతుందని సూచిస్తుంది.ు

## డీఎస్సీ నోటిఫికేషన్, వయోపరిమితి పై ప్రభుత్వం తాజా నిర్ణయం..!!




అమరావతి: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం వెల్లడించింది. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేసేదీ క్లారిటీ ఇచ్చింది. అదే విధంగా డీఎస్సీ అభ్యర్థుల వయో పరిమితి పెంపు పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నెల తొలి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారని తొలుత ప్రకటన చేసారు. కానీ, ఇప్పుడు వాయిదా పడింది. ఇక, ఈ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల.. పోస్టుల భర్తీ పైన మంత్రి లోకేష్ అసెంబ్లీలో స్పష్టత ఇచ్చారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ పైన ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత డీఎస్సీ నిర్వహణ పైన తొలి సంతకం చేస్తామని చెప్పుకొచ్చింది. డీఎస్సీ పోస్టుల భర్తీ పైన సంతకం సైతం చేసారు. కానీ, డీఎస్సీ నిర్వహణ పైన ఈ నెల తొలి వారంలో విడుదల చేస్తామని చెప్పిన నోటిఫికేషన్ వాయిదా పడింది. ఇదే అంశం పైన ఈ రోజు మంత్రి లోకేష్ అసెంబ్లీలో స్పష్టత ఇచ్చారు. వచ్చే ఏడాది అకాడమిక్ ఇయర్ ప్రారంభమయ్యే లోపు డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి నియామక ప్రక్రియ కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా డీఎస్సీ ప్రక్రియని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు లోకేష్ వివరించారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి కూడా డీఎస్సీ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఒక్క టీచర్ ఉద్యోగాన్ని కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో ఫిబ్రవరి 12, 2024 న డీఎస్సీ పేరుతో నోటిఫికేషన్ ఇచ్చారని, అది కూడా 6100 పోస్టులకు నోటిఫై చేసినట్లు గుర్తు చేసారు. డీఎస్సీ అభ్యర్థుల వయో పరిమితి వ్యవహారం పై ముఖ్యమంత్రి తో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని లోకేష్ ప్రకటించారు. ఉపాధ్యాయులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులపై డీజీపీ తో చర్చిస్తున్నామన్న లోకేష్ వాటిని కూడా ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు.

# బుల్డోజర్ సంస్కృతిపై వేటు!



'చావుకి పెడితే లంఖణానికి వస్తార'ని నానుడి. కొన్నేళ్లుగా ప్రజాస్వామ్యంలో బుల్డోజర్ స్వామ్యాన్ని జొప్పించి మురిసి ముక్కలవుతున్నవారికి సర్వోన్నత న్యాయస్థానం కీలెరిగి వాత పెట్టింది. నేరం రుజువై శిక్షపడిన లేదా నిందితులుగా ముద్రపడినవారి ఆవాసాలను కూల్చటం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. అలాంటి చేష్టలకు పాల్పడే ప్రభుత్వాధికారులు బాధితులకు పరిహారం చెల్లించటంతోపాటు వారి ఇళ్ల పునర్నిర్మాణానికయ్యే మొత్తం వ్యయాన్ని వ్యక్తిగతంగా భరించాల్సి వుంటుందని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం తేల్చిచెప్పింది. కూల్చివేతలకు ఏ నిబంధనలు పాటించాలో వివరించే మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటిని ఉల్లంఘించే అధికారులపై కోర్టు ధిక్కార నేరం కింద చర్యలు తీసుకోవటంతోపాటు వ్యాజ్యాలు కూడా మొదలవుతాయని హెచ్చరించింది. 'ఇళ్లు కూల్చినప్పుడల్లా నిశిరాత్రిలో నడిరోడ్లపై చిన్నారులూ, ఆడవాళ్లూ విలపిస్తున్న దృశ్యాలు అరాచకానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి' అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు కొన్ని విధివిధానాలు పాటించేవారు. నోటీసులిచ్చి సంజాయిషీలు తీసుకుని ఆ తర్వాత చర్యలు ప్రారంభించేవారు. కీడు శంకించినవారు న్యాయస్థానాలను ఆశ్రయించటం, వారికి ఊరట దొరకటం కూడా రివాజే. తమకు నచ్చని అభిప్రాయాలున్నా, ఏదో ఉదంతంలో నిందితులుగా ముద్రపడినా వారి ఇళ్లూ, దుకాణాలూ కూల్చే పాపిష్టి సంస్కృతి ఇటీవలి కాలపు జాడ్యం. సినిమా భాషలో చెప్పాలంటే ఇది 'పాన్ ఇండియా' సంస్కృతి! దీనికి ఆద్యుడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఉత్తర ప్రదేశ్‌లో నేర సంస్కృతిని అరికట్టడంలో, సంక్షేమ పథకాలు అర్హులకు అందించటంలో ఆయన విజయం సాధించారని బీజేపీ చెబుతుంటుంది. కానీ అంతకన్నా 'బుల్డోజర్ బాబా'గా పిలిపించుకోవటం యోగికి, అక్కడి బీజేపీకి ఇష్టం. చూస్తుండగానే ఇది అంటువ్యాధిలా పరిణమించింది. మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్, జార?ండ్, కర్ణాటకల్లో బీజేపీ ప్రభుత్వాలు బుల్డోజర్లతో విధ్వంసానికి దిగాయి. మొన్నటి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకున్నాక బాబు ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ కార్యాలయాలను బుల్డోజర్లతో కూల్చాలని చూసింది. ఒకటి రెండుచోట్ల ఆ పనిచేసింది కూడా. ఇక తమకు వ్యతిరేకంగా పనిచేశారన్న కక్షతో దిక్కూ మొక్కూలేని పేదల ఇళ్లు సైతం ఇదే రీతిలో ధ్వంసం చేసింది. రాజస్థాన్‌లో 2022లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా బీజేపీ ఏలుబడిలో ఉన్న రాజ్‌గఢ్ మున్సిపాలిటీ పరిధిలో ఈ దుశ్చర్య చోటు చేసుకుంది. మహారాష్ట్రలో శివసేన–కాంగ్రెస్–ఎన్సీపీ కూటమి సర్కారు హయాంలో నిందితుల ఇళ్లనూ, దుకాణాలనూ కూల్చారు. కేంద్రం మాటే చెల్లుబాటయ్యే ఢిల్లీలో జహంగీర్‌పురా ప్రాంతంలో మతఘర్షణలు జరిగినప్పుడు అనేక ఇళ్లూ, దుకాణాలూ నేలమట్టం చేశారు. బాధితులు సుప్రీంకోర్టు ఉత్తర్వులు పొందేలోగానే విధ్వంసకాండ పూర్తయింది. 2020 నుంచి ముమ్మరమైన ఈ విష సంస్కృతిపై సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరిస్తూనే వచ్చింది. 'నిందితులు మాత్రమే కాదు, శిక్ష పడినవారి ఇళ్లను సైతం కూల్చడానికి లేదు. ఈ విషయంలో చట్టనిబంధనలు పాటించి తీరాలి' అని స్పష్టం చేసింది. కానీ ఆ చేష్టలు తగ్గిన దాఖలా లేదు. చుట్టూ మూగేవారు 'ఆహా ఓహో' అనొచ్చు. అవతలి మతంవారి ఇళ్లు, దుకాణాలు కూలుతున్నాయంటే తన్మయత్వంలో మునిగే వారుండొచ్చు. ఆఖరికి ఇళ్లు కూల్చిన ఉదంతాల్లో పాలుపంచుకున్న అధికారులు విందులు చేసుకున్న ఉదంతాలు కూడా వెల్లడయ్యాయి. కానీ సమాజంలో అరాచకం ప్రబలకూడదన్న ఉద్దేశంతో రాజ్య వ్యవస్థ ఏర్పడినప్పుడూ... రాజ్యాంగమూ, చట్టాలూ ఉన్నప్పుడూ... రాజ్యవ్యవస్థే తోడేలుగా మారితే దిక్కెవరు? సుప్రీంకోర్టు వద్దుగాక వద్దని చెప్పాక కూడా ఈ పోకడ ఆగలేదంటే ఏమను కోవాలి? ఒక వ్యక్తి నిజంగా తప్పు చేశాడనుకున్నా అతని కుటుంబమంతా అందుకు శిక్ష అనుభవించి తీరాలన్న పట్టుదల నియంతృత్వ పోకడ కాదా? సుప్రీంకోర్టు 95 పేజీల్లో ఇచ్చిన తీర్పు ఎన్నో విధాల ప్రామాణికమైనదీ, చిరస్మరణీయమైనదీ. 'ఇల్లంటే కేవలం ఒక ఆస్తి కాదు... అది కొందరు వ్యక్తుల, కుటుంబాల సమష్టి ఆకాంక్షల వ్యక్తీకరణ. అది వారి భవిష్యత్తు. వారికి స్థిరత్వాన్నీ, భద్రతనూ చేకూరుస్తూ, సమాజంలో గౌరవం తీసుకొచ్చేది. ఇలాంటి ఇంటిని బలవంతంగా తీసుకోవాలంటే ముందుగా ఇతర ప్రత్యామ్నాయాలేవీ లేవని అధికారులు విశ్వసించాలి' అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించిన తీరు అమానవీయత నిండిన పాలకులకు ఏమేరకు అర్థమైందో సంశయమే. ఆ మాటెలా వున్నా కఠిన చర్యలుంటాయన్న హెచ్చరిక వారిని నిలువరించే అవకాశం ఉంది. దేశంలో దిక్కూ మొక్కూలేని కోట్లాదిమంది సామాన్యులకు ఊరటనిచ్చే ఈ తీర్పులో హిందీ భాషా కవి ప్రదీప్ లిఖించిన కవితకు కూడా చోటు దక్కింది. దాని సారాంశం – 'ఇల్లు, పెరడు ప్రతి ఒక్కరి స్వప్నం. ఆ కలను కోల్పోవడానికి సిద్ధపడతారా ఎవరైనా?' బ్రిటన్ న్యాయకోవిదుడు లార్డ్ డెన్నింగ్ చేసిన వ్యాఖ్యలను కూడా తీర్పులో ఉటంకించారు. 'రాజ్యా ధికారాన్ని ధిక్కరించి అతి సామాన్యుడు వేసుకున్న గుడిసె చిరుగాలికే వణికేంత బలహీనమైనది కావొచ్చు. ఈదురుగాలికి ఇట్టే ఎగిరిపోవచ్చు. దాన్ని వర్షం ముంచెత్తవచ్చు. కానీ చట్టనిబంధన అనుమతిస్తే తప్ప ఆ శిథిల నిర్మాణం వాకిలిని అతిక్రమించటానికి ఇంగ్లండ్ రాజుకు సైతం అధికారంలేదు' అని లార్డ్ డెన్నింగ్ అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు చూశాకైనా తమపై ఏ స్థాయిలో విశ్వాసరాహిత్యం ఏర్పడిందో ప్రభుత్వాలు గ్రహించాలి. నీతిగా, నిజాయితీగా, రాజ్యాంగానికి అనుగుణంగా పాలించటం నేర్చుకోవాలి.

# నదీ కాలుష్యం భావితరాలకు ప్రమాదం!



భారతదేశంలోని అనేక నగరాలు నది ఒడ్డున ఉన్నాయి. నీటి పారుదల, రవాణా, తాగునీరు మొదలైన వాటికి ఇవి సహాయ పడతాయి. కానీ మాన వ నివాసం ఉన్నచోట, మనుషులు సృష్టించే వ్యర్థాలు అన్నీ ఈ నదుల్లోకి పోయడం వల్ల నదుల కాలుష్యం ఏర్పడుతుంది. సాంకేతికత రావడంతో పాటు పారిశ్రామిక పరిణామంతో అనేక పరిశ్రమలు వచ్చాయి. ఈ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలన్నింటినీ నదుల్లోకి వదులుతున్నారు. క్రమంగా ఈ వ్యర్థాల తీవ్రత పెరగడం మొదలైంది. పారిశ్రామిక కాలుష్య కారకాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నదుల్లోకి చేరాయి. ఇది భారతదేశంలో నదుల కాలుష్య దృశ్యాన్ని తీవ్రతరం చేసింది. రసాయన వ్యర్థాలలో భారీ లోహాలు, రేడియోధార్మిక వ్యర్థాలు, ప్లాస్టిక్, చమురు వ్యర్థాలు మొదలైనవి ఉన్నాయి. రసాయన వ్యర్థాల ప్రభావాలు చాలా ప్రమాదకరమైనవి, జీవితానికి ప్రమాదకరమైనవి.

### నదుల కాలుష్యానికి కారణాలు..

నది కాలుష్య కారకాలను ప్రధానంగా సహజ సూక్ష్మక్రిములు, మానవ నిర్మిత రసాయనాలుగా వర్గీకరించవచ్చు. ప్రాథమికంగా వివిధ వ్యాధులకు కారణమయ్యే జీవులు, మృతదేహాలు మొదలైనవాటిని కలిగి ఉంటాయి. వివిధ మృతదేహాలను ఎటువంటి ఆలోచన లేకుండా నదుల్లోకి విసిరివేస్తారు. ఇది నదీ కాలుష్యానికి దారితీస్తుంది. మురుగు, మలమూత్రాలను బహిరంగంగానే నీటిలోకి వదులుతున్నారు. మురుగు నుండి వచ్చే సూక్ష్మజీవుల కాలుష్యాలు తరచుగా అంటు వ్యాధులకు దారితీస్తాయి, ఇవి తాగునీటి ద్వారా జల జీవులకు భూసంబంధమైన జీవులకు సోకుతాయి. రసాయనిక, పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి విడుదల చేయడానికి ముందు వాటిని సరిగ్గా శుద్ధి చేయకపోవడం వలన వాటిని కలుషితం చేస్తుంది.

### అత్యంత కలుషితమైన నదులు..

ఒక సర్వే ప్రకారం, భారతదేశంలో అత్యంత కలుషితమైన నదులలో గంగా, యమునా, సబర్మతి ఉన్నాయి. ఈ నదీ తీరాలు దేశంలోని అత్యంత అభివృద్ధి చెందిన కొన్ని నగరాలకు నిలయంగా ఉన్నాయి. గంగా నదిలో కాలుష్యం ఎక్కువగా గృహ వ్యర్థాల కారణంగా ఉంది. ఈ పవిత్ర నదిలో అనేక మతపరమైన ఆచారాలు నిర్వహించబడుతున్నాయి. సామూహిక స్నానం, ఆచారాలు కాలుష్యానికి చాలా దోహదం చేస్తాయి. అంతేకాకుండా, గృహ, వ్యవసాయ వ్యర్థాలు కూడా చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు యమునా నదిలో పారిశ్రామిక వ్యర్థాలు ఎక్కువగా పారుతున్నాయి. హర్యానాలో, ఇది పురుగుమందులు వ్యవసాయ వ్యర్థాలతో కలుషితమవుతుంది. కానీ అది ఢిల్లీలోకి ప్రవేశించినప్పుడు, పారిశ్రామిక చెత్త పారవేసే కాలువగా మారుతుంది.

### కాలుష్యం నుండి ఎలా నిరోధించాలి!

నదుల కాలుష్య నివారణకు వివిధ చర్యలు తీసుకోవాలి. ముందుగా, ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. నీటి కాలుష్యం యొక్క ప్రమాదకర ప్రభావాలను అర్థం చేసుకోకపోతే, వారు దానిని నిరోధించడానికి శ్రద్ధ చూపరు. సరైన మురుగునీటి వ్యవ స్థను నిర్మించాలి. నేటి సమాజంలో సరైన వ్యర్థాల నిర్వహణ అత్యంత ముఖ్యమైనది. పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి వదిలే ముందు వాటిని శుద్ధి చేయాలి. నదుల కాలుష్యానికి సంబంధించి కఠినమైన నిబంధనలు రూపొందించాలి. అంతేకాకుండా నిబంధనలను కూడా అమలు చేయాలి. మానవ జాతి మనుగడకు, అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైనది. కనీసం మన స్వార్థం కోసం అయినా నదులను కలుషితం కాకుండా కాపాడుకోవాలి. బాధ్యతా యుతమైన పౌరులుగా ఉండి మన నదులను పరి శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

### మూసీ నది ప్రక్షాళన..

కృష్ణా నది ఉపనది మూసీ. ఇది అనంతగిరి కొండల్లో జన్మించి పారుకుంటూ మహానగరం హైదరాబాద్ చేరుకోగానే పూర్తి కాలుష్యమయం అయి తుంది. ఈ మూసీనే ఒకప్పుడు పట్నానికి తాగునీరు ఇచ్చేది, నేడు విషంగా మారిపోబయింది. పట్టణం మొత్తం వ్యర్థాలు, పరిశ్రమలకు సంధించి, గృహాలలోని వ్యర్థాలు అన్నీ మూసీలోనే వదులుతున్నారు. రసాయనాలు కలిసిన నీరు పూర్తిగా కాలుష్యంగా మారి ఒక్క హైదరాబాద్ మాత్రమే కాకుండా పట్నం తరువాత మూసీ పారుతున్న ప్రతి ప్రాంతానికీ శాపంగా మారుతోంది, ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన అభినందించదగిన విషయం. అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా దీన్ని ఆదర్శంగా తీసుకొని నదుల ను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది.

# డీఎస్సీ జరపాల్సిందే..!



చకచకా జరిగిపోతుందని లక్షలాది నిరుద్యోగులు విస్తర్లు వేసుకుని ఎదురు చూస్తున్నారు. అనుకున్నట్లుగానే మెగా డీఎస్సీ అంటూ ప్రకటన అయితే విడుదలైంది. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసుకుని కోచింగ్ సెంటర్లు కిక్కిరిసిపోయాయి. స్వల్పకాలిక శిక్షణతో ఉద్యోగం పొందొ చ్చనే ఆశలపై నీళ్లు చల్లుతూ డీఎస్సీ షెడ్యూలు ప్రకటనకు ముందే వాయిదా వేసే దిశగా ప్రభుత్వం సంకేతాలిచ్చింది. మూడు దశాబ్దాలకు పైగా నలుగుతున్న ఒక రాజకీయ సమస్యతో బట్టతలకు మోకాటి వెంట్రుకలతో ముడిపెట్టి వాయిదాకు నిర్ణయించేసారు.

"లంఖణానికి పెడితేగానీ పథ్యానికి రాదు" అనే సామెత పాత తరానికి ఎంతగా తెలుసో డీఎస్సీ రాసే భావి ఉపాధ్యాయులకు తెలియాల్సి వుంది. ప్రభుత్వం తరఫున ఎవరు ప్రకటన ఇచ్చినా దానికి చట్టబద్ధత ఉండి తీరాలి. ప్రభుత్వంలో ఎవరున్నా, మానవ శరీరంలో గుండెకు వున్నంత గొప్ప బాధ్యతతో మసలుకోవాలి. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయ నియామకాల్లేవు. మెగా డీఎస్సీ అంటే ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి విద్యా ప్రమాణాల పెంపుకు అవసరమైనంత మంది బోధనా సిబ్బందిని నియమిస్తారని అందరూ ఎదురు చూశారు. అయితే స్వల్పకాలిక శిక్షణతో ఉద్యోగం పొందొచ్చనే ఆశలపై నీళ్లు చల్లుతూ డీఎస్సీ షెడ్యూల్ ప్రకటనకు ముందే వాయిదా వేసే దిశగా ప్రభుత్వం సంకేతాలిచ్చింది.

### ప్రకటన.. వెంటనే వాయిదా ఎందుకు?

కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెనువెంటనే కొలువుల విందు

### ఈ నియామకాలు జీతాలకు కాదు..

ఉపాధ్యాయ నియామకాలు కేవలం నిరుద్యోగులకు జీతాలిచ్చి సంతృప్తి పరచడం కోసం మాత్రమే కాదు. విద్యారంగంలో బోధనా కొరతను అధిగమించడం కోసం. సర్కారు బడిని నమ్ముకొని తమ పిల్లలను పంపుతున్న బడుగుల జీవితాల్లో వెలుగులు నింపడం కొసం. దిగజారిపోతున్న విలువలను పునరుద్ధరించడం కొసం పడిపోతున్న ఫలితాలను పూటీ పెట్టి లేపడం కోసం. వేలం వెర్రిగా ప్రయివేటు పాఠశాలలకు తరలిపోతున్న బడి ఈడు పిల్లలకు ప్రభుత్వ బడిని పరిచయం చేయడం కోసం. బంగారు భవిష్యత్తును పోగొట్టుకొని పశువుల కాపర్లు, బాల కార్మికులుగా మారుతున్న భావితరాలకు భరోసా కల్పించడం కోసం. ఇలా ఎన్నో లక్ష్యాల నేపథ్యం ఉంది. ఉపాధ్యాయ నియామకాల వెనుక ఆ లక్ష్య సాధనకు నిర్దిష్ట కార్యాచరణ ఉండాలి. ఇల్లలకగానే పండగవుతుందా? డీఎస్సీ ప్రకటన చేస్తేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందా? నిరుద్యోగుల్లో నిరాశా నిస్పృహలను పారద్రోలే చర్యలు ఇప్పుడు తక్షణ కర్తవ్యం.

### నియామక ప్రక్రియ జరపాలి!

భారత రాజ్యాంగంలోని వివిధ నిబంధనల కింద ఉచిత, నిర్బంధ విద్యకు పిల్లల హక్కు చట్టం, 2009 ప్రకారం, 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ప్రాథమిక హక్కుగా అందించబడాలి. మరి ఉపాధ్యాయుల కొరతతో రాజ్యాంగ లక్ష్యాల సాధన సాధ్యమా? ఇపుడు పాలకులు చేస్తున్నవి కొత్తగా సృష్టించబడిన ఖాళీలు కావు. ఎంతో కాలంగా భర్తీకి నోచుకోబడినవనే సంగతి మర్చిపోకూడదు. బడ్జెట్ కేటాయింపులు గల పోస్టులను భర్తీ చేయడానికి ముహూర్తాలు పెట్టుకుంటున్న ప్రభుత్వాలు పోలీసు నియామకాలకు ఆ నియమాలు నిర్దేశించుకోవా? తమిళనాడులో కేవలం 45 రోజుల్లో ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తవుతుంది. అందుకోసం వారు అనుసరిస్తున్న విధానంపై పరిశీలన జరపాలి. విద్యా సంవత్సర కాలం వృధా కాకుండా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

### తరగతికో ఉపాధ్యాయుడు తప్పనిసరి!

32వేల పైచిలుకు ఉండాల్సిన ఉపాధ్యాయ ఖాళీలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న తిరోగమన విధానాలు విద్యారంగానికి మరణశాసనం అయ్యాయి. ప్రాథమికోన్నత పాఠశాలలకు జవసత్వాలు నింపి పల్లె వీధుల్లో ఆగిన విద్యను సెకండరీ దశకు చేరేలా చూడాలి. సబ్జెక్టు టీచర్లకు బదులు ఖచ్చితంగా ప్రతి పాఠశాలలో తరగతికో ఉపాధ్యాయుడి ఉండేలా చూడాలి. గత కొంతకాలంగా సంక్షేమ పథకాలు ప్రజల కళ్ల కు గంతలు కట్టాయి. అందువల్లే మహోత్కృష్టమైన భాషా సౌందర్యం కలిగివున్న తెలుగు భాష మాధ్యమమే అంతర్ధానమైతే కూడా మౌనం దాల్చిన నేపథ్యంలో ఎవరు ఎవరిని చైతన్య పరచాలి? 16 వేలతో అట్టహాసంగా ప్రకటింపబడిన డీఎస్సీ ప్రక్రియను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాల్సిన ప్రభుత్వం మౌనం వీడాలి. బాధ్యతాయుత విధానాల పునాదులే ప్రభుత్వాల నిబద్ధతను ఋజువుచేస్తాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com